




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం , 13 జనవరి 2026

పేజీలు 14


రాష్ట్రంలోనే కాదు దేశంలో ఎక్కడ చూసినా పోలీస్ స్టేషన్లో 24 గంటలు తెరుచుకునే ఉంటాయి. పోలీసులు షిఫ్ట్ ప్రకారం నిరంతరం సేవలందించడం చూస్తూ ఉంటాం. ఇది పోలీసు యంత్రాంగం విధి, బాధ్యతలు. అయితే సత్య సాయి జిల్లా ముదిగుబ్బ రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్లో సోమవారం అరుదైన సంఘటన చోటుచేసుకుంది. తమ విధివిధానాలకు పాతర వేసి ఏకంగా సర్కిల్ కార్యాలయానికి తాళాలు వేసేశారు.




# ముదిగుబ్బ పోలీసుల నిండా నిర్లక్ష్యం

## నిబంధనలు బాధ్యతలు కాలరాసి

- ఏకంగా సర్కిల్ కార్యాలయానికి తాళాలు వేసి పలాయనం
- పోలీసు చరిత్రలోనే అరుదైన ఘటన
- స్టేషన్ మూసి వేయడం పై ప్రజల్లో హేవగింపు
- సీరియస్ గా పరిగణించిన జిల్లా యంత్రాంగం

**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:**

ముదిగుబ్బ పోలీసుల వ్యవహరించిన తీరు పట్ల సర్వత్ర విమర్శల పాలవుతున్నారు. ఉన్నతాధికారుల పట్ల అక్కడున్న పోలీస్ యంత్రాంగానికి భయం లేకపోవడం లేదా నిర్లక్ష్యమా? వారి మధ్య అనైక్యతో తెలియదు గాని ఆ పోలీసుల పనితీరు పట్ల జిల్లా పోలీసు యంత్రాంగాన్నే విస్మయానికి గురి చేసేలా చేసింది. ఈ వింత సంఘటన సోమవారం సత్యసాయిజిల్లా ముదిగుబ్బ రూరల్ సర్కిల్ పరిధిలో చోటుచేసుకుంది.

మిగతా 2లో

### ముదిగుబ్బ సిఐ సునీత ఏమంటున్నారంటే..

కార్యాలయానికి తాళాలు వేయడం పట్ల ముదిగుబ్బ సీఐని సంప్రదించగా తాను కుప్పం నియోజకవర్గానికి పని నిమిత్తం వెళ్లానని స్టేషన్లో ఇద్దరూ లేదా ముగ్గురు సిబ్బంది మాత్రమే ఉంటారన్నారు. మధ్యాహ్నం సమయంలో భోజనం కోసం వెళ్ళేటప్పుడు కార్యాలయంలో విలువైన వస్తువులు ఉండటం వల్ల ముందు జాగ్రత్తగా తాళాలు వేసుకొని వెళ్లి ఉంటారన్నారు. ఈ చిన్న విషయానికి కొందరు వ్యక్తులు రాద్ధాంతం చేస్తున్నారు. స్టేషన్ కు కూడా తరచూ ప్రజలు ఎవరూ రారన్నారు.

---

# బెలుగుప్ప మండలంలో లీగల్ మెట్రాలజీ అధికారి తనిఖీలు

04

దుకాణదారులకు రూ.23,000లు అపరాధ రుసుము వేసిన అధికారి



# ఆసుపత్రిలో కమ్ముకున్న చీకట్లు

08

మళ్లీ అదే సీన్ రిపీట్ - భయం గుప్పెట్లో రోగులు, వైద్య విద్యార్థులు పొంచి ఉన్న పెను ప్రమాదం



---



## జిల్లా ఎస్పీ ఆదేశాలతో

# కదిరిలో కార్డెన్ సెర్చ్

- నిజాంవలీ కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు.. అనుమానిత నివాసాలు తనిఖీలు
- ధ్రువపత్రాలు సరిగా లేని 65 ద్విచక్రవాహనాలు, 16ఆటోలు స్వాధీనం
- గంజాయి, డ్రగ్స్ వంటి వాటిపై ఉక్కుపాదం
- కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి

మిగతా 5లో

---

## బెంగుళూరు- విజయవాడ ఎకనమిక్ కారిడార్‌పై

# నాలుగు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల సృష్టి



**నాలుగు గిన్నిస్ రికార్డులకు శ్రీ సత్యసాయి జిల్లా వేదిక కావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం..**

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా లో బెంగళూరు -కడప - విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణ పనుల్లో గిన్నిస్ రికార్డులు సాధించిన సందర్భంగా సోమవారం నల్లమాడ మండల సమీపంలో జాతీయ రహదారి 544జి పక్కన నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా అమరావతి నుంచి వర్చువల్ గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాగపూ ర్ నుంచి కేంద్ర రహదారులు రవాణా మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. గతంలో రహదారి నిర్మాణ విభాగంలో ఒక ఇండియా బుక్ ఆఫ్ రికార్డు, ఒక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు సాధిం చిన రాజ్ పథ్ ఇన్ఫ్రా కాన్ ప్రయివేట్ లిమిటెడ్ వారు మరో మారు అదే విభాగం లో నాలుగు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులను సాధించి మరోసారి చరిత్ర సృష్టించారు. ఈ క్రమంలో గతంలో తాము సాధించిన గిన్నిస్

మిగతా 3లో

---



## బత్తలపల్లిలో

# అర్ధరాత్రి దొంగల బీభత్సం

### వ్యక్తిపై దాడి చేసి 80 నాటుకోళ్ల అపహరణ

బత్తలపల్లి మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వేల్పుమడుగు రోడ్డులో నివాసం ఉంటున్న రాజేష్ అనే వ్యక్తి ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. సుమారు 12 గంటల సమయంలో ఆరుగురు గుర్తు తెలియని వ్యక్తులు రాజేష్ ఇంటిపై దాడికి దిగారు.దఘటన **వివరాలు:** రాజేష్ తన నివాసంలో నాటుకోళ్లను పెంచుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా చొరబడ్డ ఆరుగురు దుండగులు, రాజేష్‌ను అడ్డుకుని అతనిపై భౌతిక దాడికి పాల్పడ్డారు. అనంతరం వారు ఇంటి ప్రాంగణంలో ఉన్న దాదాపు 80 నాటుకోళ్లను

మిగతా 3లో

## కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని గోడిసెలపల్లి గ్రామ పంచాయతీ లో సోమవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హను మంత్ రెడ్డి మండల కన్వీనర్ మోహన్ రెడ్డి గ్రామ రైతులు తో కలిసి ప్రారంభించారు.. అనంతరం సంయుక్తంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి రైతు ల అభ్యున్నతికే కృషి కృషి చేస్తున్నామని నాయకులు పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో ఏడిఏ పద్మజ, సోమలాపురం ఎంపీటీసీ సభ్యుడు మొండి మల్లి కార్జున, దొడగట్ట మాజీ సర్పంచ్, రామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

## హెచ్‌పివి వ్యాక్సిన్ పై ఆశాలకు అవగాహన



ఉరవకొండ, మేజర్ న్యూస్ : హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ వలన మహిళల్లో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వస్తోందని డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ వెంకటేష్ నాయక్ హెచ్ పి వి వ్యాక్సిన్ పై ఆశాలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ త్వరలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో హెచ్పివి వ్యాక్సిన్ కూడా చేరుతుందని గుర్తు చేశారు. 14 ఏళ్ల వయస్సు కలిగిన ఆడ పిల్లలందరికీ ఈ వ్యాక్సిన్ ఇస్తారని, ఆశాలు ఇంటింటికి వెళ్లి 14ఏళ్ల వయస్సు కలిగిన ఆడపిల్లల జాబితా సిద్ధం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హెచ్. ఎండి షఫీ, సూపర్వైజర్ శేఖర్, సి హెచ్ ఓ , ఏఎన్ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండలంలోని చాబాల హెల్త్ వెల్నెస్ సెంటర్ లో బళ్లారి ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి, సర్ప ంచ్ మల్లెల జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం చాబాల హెల్త్ వెల్నెస్ సెంటర్లో కంటి వైద్యులు బసవరాజు, పరుశురాం రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా 50 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. మరో 12 మందిని కంటి శస్త్ర చికిత్సకు ఎంపిక చేసినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మేకల భీమేష్, ఆరోగ్య కార్యకర్తలు వరలక్ష్మి, పావని, ఆశా కార్యకర్తలు లింగమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : యువశక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద అని ఉక్కీసుల గోపాల్, వార్డు సభ్యులు నిరంజన్ గౌడ్ అన్నారు. సోమవారం పట్టణములో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలను వారు ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కీసుల గోపాల్, వార్డు సభ్యులు నిరం జన్ గౌడ్ ఆధ్వర్యంలో వివేకానందుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుని నినాదం లేవండి, మేల్కొనండి, గమ్యం చేరేవరకు విశ్రమించకండి అని యువతను మేల్కొల్పారని కొనియాడారు. ఆత్మవిశ్వాసంతో యువత దేన్నైనా సాధించవచ్చని స్వామి వివేకానంద యువతను ప్రోత్సహించినట్లు చెప్పారు. భారతదేశం అత్యధిక యువశక్తి కలిగిన దేశమని, ఈ శక్తిని సరైన మార్గంలో వినియోగించినప్పుడే వివేకానందుడు కలలుగన్న భారతావని సాకారం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముండాస్ ఓబులేసు, మోపిడి చంద్ర, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, భీమలింగ, వెంకటేశులు, అనిల్, నాగమల్లి, ఆనంద్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం, డంపింగ్ యార్డ్ వద్ద కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజ

### మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి, ప్రజల ఆరోగ్యమే పరమావధిగా శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా కొన్ని సంవత్సరాలుగా పట్టణ ప్రజలకు ఇబ్బందిగా మారిన డంపింగ్ యార్డ్ పనులను ఊరి వెలుపలకు తరలించిన అనంతరం అక్కడ రక్షణ గోడ నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. అభివృద్ధి పథంలో సురేంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి సోమశేఖర్, మార్కెట్ యాడ్ చైర్మన్ లక్ష్మీ రమేష్ లు ఈ కార్యక్రమానికి హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్



చైర్మన్ గౌతమి సోమశేఖర్ మాట్లాడుతూ పట్టణం లో గత కొన్ని నీళ్లు గా పేరుకుపోయిన సమస్యలను సురేంద్రబాబు అధికారం చేపట్టగానే అంచలం చలుగా పరిష్కరిస్తున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు దంప్యాడ్ను పట్టణానికి దూరంగా తరలించి ఆ ప్రాంతానికి రక్షణగా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నారు. పట్టణాన్ని సుందరంగా ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వై పి రమేష్, జిల్లా పార్లమెంట్ కార్యదర్శి కొలిమి షమీర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కోరంకి రాజశేఖర్, బుజ్జి మురళి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముదిగుబ్బ పోలీసుల నిండా నిర్లక్ష్యం!

▸▸ మొదటి పేజీ తరువాయి

**నిబంధనలు బాధ్యతలు మరిచిన ఆ పోలీసులు....** ముదిగుబ్బ రూరల్ పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకున్న ఘటనపై ప్రజా సంఘాలు, బాధితులు, ప్రజా నాయకులు తీవ్ర అసంతృప్తికి గురిచేసేలా చేసింది. సాధారణంగా సోమవారం గ్రీవెన్స్ డే వంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ముదిగుబ్బ రూరల్ స్టేషన్ కింద ముదిగుబ్బ గ్రామాలతో పాటు పట్నం, తాడిమర్రి మండలం ఈ సర్కిల్ పరిధిలోకి వస్తాయి. దీంతో ప్రజలు బాధితులు తమ సమస్యలను చెప్పుకోవడానికి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తుంటారు. వివిధ కేసులకు సంబంధించి పోలీస్ స్టేషన్ కి వెళ్ళి మొరపెట్టుకుంటుంటారు. ముదిగుబ్బ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులు పోలీస్ అధికారుల కోసం గంటల తరబడి వేచి ఉన్నప్పటికీ, స్టేషన్ తాళం వేసి ఒక్క సిబ్బంది కూడా లేకపోవడంతో వినతులు ఇవ్వలేక వెనుదిరగాల్సి వచ్చింది. దీంతో వారు బాధ్యతలు ఎంత నిర్లక్ష్యంగా చేపడుతున్నారో స్టేషన్కు తాళాలు వేయడం బట్టే తెలుస్తోందని పలువురు పేర్కొనడం గమనార్హం.

**విమర్శల వెల్లువ...** అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం కోసం వచ్చే ప్రజలకు స్టేషన్ మూసివేసి ఉండడం వల్ల ప్రజల భద్రతపై తీవ్ర సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముదిగుబ్బ మండల ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వీటిపై జిల్లా యంత్రాంగం కూడా సీరియస్గా పరగనిస్తున్నట్లు సమాచారం.

## రైతులు దళారులను నమ్మి మోసపోకండి

### విడపనకల్లు మండల కేంద్రంలో కందుల కొనుగోలు కేంద్రం ఏర్పాటు



విడపనకల్లు, మేజర్ న్యూస్ : రైతులు దళారులను నమ్మి మోసపోకుండా తమ కంది ఉత్పత్తులను మద్దతు ధర రూ. 8000లతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని ఎంపీడీవో చల్లా రాధాకృష్ణ, మండల వ్యవసాయ అధికారి హెచ్. పెన్నయ్య తెలిపారు. సోమవారం మం డల కేంద్రం వ్యవసాయ గోదాములో ఏపీ మార్కెట్ ఆధ్వర్యంలో పెద్ద కొట్టాల పల్లి రైతు ఉత్పత్తిదారుల సంఘం కందుల కొనుగోలు కేంద్రాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఏవో హెచ్. పెన్నయ్య మాట్లాడుతూ రైతుల నుంచి మద్దతు ధర రూ. 8000లతో కందులను కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. ఒక ఎకరాకు నాలుగు క్వింటాళ్లు చొప్పున, ఈ పంట నందు నమోదైన విస్తీర్ణాన్ని బట్టి కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. 12 శాతం తేమ తప్పనిసరి అని గుర్తు చేశారు. రైతులు ఆధార్ కార్డు, భూమి పట్టాదారు పాస్ బుక్, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలను కొనుగోలు కేంద్రంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేల్పుమడుగు సర్పంచ్ తిప్పారెడ్డి, కొత్తకోట సర్పంచ్ రాజు, కరకముక్కల సర్పంచ్ వన్నప్ప, హావలిగి రమేష్, నాయకులు ఓబుల నాయుడు, శ్రీరాములు, రైతు సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఉత్తర్వులతో కంది పంట స్వాధీనం



విడపనకల్లు, మేజర్ న్యూస్ : కోర్టు ఉత్తర్వుల మేరకు రైతు జయ కుమార్ తన పొలంలో కంది పంటను సోమవారం స్వాధీనం చేసుకున్నారు. అయితే విడపనకల్లు మండలం వేల్పుమడుగు పొలం సర్వేనెంబర్ 141 లో 21.05 రైతు జయ కుమార్ కు జనార్దన్ పల్లి సర్పంచుకు వివాదం నెలకొంది. ఇటీవలే సదరు రైతు తన పొలంలోని కంది పంటను ఓడుపుకునేందుకు వెళితే జనార్ధన పల్లి గ్రామస్తులు అడ్డుకోవడంతో పోలీసులు, రెవెన్యూ అధికారులు భూవివాదాన్ని పూర్తిస్థాయిలో విచారించి సమస్యను పరిష్కరిస్తామని సూచించారు. అంతవరకు పొలంలో సాగైనా కంది పంట తమ ఆధీనంలో ఉంటుందని రైతు జయకుమార్ కు భరోసా ఇచ్చారు. తాజాగా రైతు జయకుమార్ పోలీసుల రక్షణలో పంటను స్వాధీనం చేసుకునేందుకు కోర్టు ఉత్తర్వులతో పోలీసులను ఆశ్రయించారు. దీంతో ఉరవకొండ సిఐ మహానంది ఎస్సైలు కాజా హుస్సేన్, జనార్దన్ నాయుడు పోలీస్ పహారాలో రైతు జయ కుమార్ తన కంది పంటను సొంతం చేసుకున్నారు. అయితే కంది పంట దిగుబడిని పోలీసులు ఒక ఒప్పందాన్ని రైతు జయకుమార్ నుంచి ఒప్పించి కంది పంట దిగుబడిని రెవిన్యూ అధికారుల స్వాధీనంలో ఉంచినట్లు సమాచారం.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### ఆయుర్ ఆధ్వర్యంలో పిల్లలకు వకృత్వ పోటీలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : యువశక్తికి స్ఫూర్తిదాయకుడు స్వామి వివేకానంద అని ఈశ్వరీయ బ్రహ్మకుమారి పుష్ప, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, అనంతపురం రీజినల్ చైర్మన్ గణేష్ బాబు తెలిపారు. సోమ వారం పట్టణములో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయుర్ ఆధ్వ ర్యంలో యువజన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయుర్ అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, వెంకట్ గురూజీ ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని పిల్లలకు మూడు విభాగాలలో వకృత్వం, వేషధారణ, వ్యాసరచన, యోగాసన, ధ్యానం పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబ రిచిన పిల్లలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అదేవి ధంగా మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, సేవ, చదువులో రాణించిన యువతను ప్రోత్సహించడంలో భాగంగా ఉత్తమ యువతను అభినందించి ప్రోత్సహిం చారు. ఇందులో భాగంగా ఒకే డీఎస్సీలో ఐదు ఉద్యోగాలు సాధించిన ఆర్. శ్రీనివాస్, రక్తదాత మోహన్, డిగ్రీ చదువుతూ ఎన్ఎస్ఎస్ లో ఉత్తమ సేవలు అందిస్తున్న సాయి జోత్స్న, ఒక వైపు చదువుకుంటూ మరోవైపు సాయంత్రం ఉచిత ట్యూషన్ చెబుతూ నిస్వార్థ సేవలందిస్తున్న తరుణ్ కుమార్ యూత్ ఐకాన్ అవార్డ్స్ అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్ ప్రతిని ధులు చంద్రమోహన్, శంకరయ్య, శ్రీనివాస్, శ్రీదేవి, శైలజ, పద్మావతి, రాధా, మౌనిక, పృధ్వి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీరాములు, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

### రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షులు కలుకూరు కాంతరాజు



అమరాపురం మేజర్ న్యూస్: బెంగళూరు సప్తగిరి కాలేజ్ సర్కిల్ నందు స్వామి వివేకానంద జయం తి సందర్భంగా స్వామి వివేకా నంద చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలు కూరు కాంతరాజు మరియు మిత్రులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగిం ది. స్వామి వివేకానంద జయంతి ని మనం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నాం ఈ సందర్భంగా యువతీ, యువకులకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ మహనీయుడు యువ తను ఉద్దేశించి చెప్పిన ఒక మాటను గుర్తు చేసుకుందాం. లేవండి.. మేల్కొం డి.. గమ్యం చేరే వరకు విశ్రమించకండి స్వామి వివేకానంద ప్రేరణాత్మక పిలుపు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం. ఏ దేశానికైనా యువత చైతన్యం గొప్పది. వారి చైతన్యం పైనే ఆ దేశ అభివృద్ధి , భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, ఎవరైనా సరే.. యువత మంచి మార్గంలో నడవాలని కోరారు.

## బత్తలపల్లిలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

›› మొదటి పేజీ తరువాయి

అపహరించుకుని పరారయ్యారు. ఈ ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బత్తలపల్లి పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు తెలిపారు. చీకటిని ఆసరాగా చేసుకున్న దొంగలు వేల్పుమడుగు రోడ్డులో సరైన వీధి దీపాలు లేకపోవడమే ఈ దొంగతనానికి ప్రధాన కారణమని బాధితుడు మరియు స్థానికులు ఆరోపిస్తున్నారు. వీధిలైట్లు వెలగకపోవడంతో ఆ ప్రాంతం మొత్తం చీకటిగా ఉండటం దొంగలకు వరంగా మారింది. ఈ చీకటిని ఆసరాగా చేసుకు నే దుండగులు సులభంగా వచ్చి తమ పని కానిచ్చే శారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన సమస్య: వీధిలైట్లు లేకపోవడం. ఈ ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## వివేకానంద స్వామి సూక్తులు ఎల్లా వేళలా ఆచరణీయం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : స్వామి వివేకా నంద 163వ జయంతి కార్యక్రమం వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో వివేకానంద భవన్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిన్మయ మిషన్ స్వామి ఆత్మ విధానం ద్ , రిటైర్డ్ ఏఎస్పి జె మల్లికార్జున వర్మ , జగిత్యా జిల్లా జడ్జి నారాయణ, వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు ఎం రాజా శేఖర రెడ్డి, కార్యదర్శి సి స్ హనుమంత రెడ్డి, దివాకర్, కోఆర్డినేటర్, ఈ.ఎన్. మారుతీ ప్రసాద్, సుశీల, కృష్ణవేణి, ధనుంజయ అన్ని యోగ సెంటర్స్ నుండి యోగ సాధకులు, మొదలగువారు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారం భంలో హనుమాన్ చాలిస్, భగవద్గీత పఠనం, మరియు రామ భజన హనుమంత్ రెడ్డి నిర్వహిం చారు. స్వామి వివేకానంద, రామ కృష్ణ విగ్రహాలకు పూలమాలలతో అలంకరించారు. ముఖ్య అతిథి



చిన్మయ మిషన్ స్వామి ఆత్మ విధానంద్ మాట్లాడు తూ స్వామి వివేకానంద సూక్తులు ఎల్లవేళలా ఆచరణీయమని తెలియజేశారు. రిటైర్డ్ ఏఎస్పి జె మల్లికార్జున వర్మ మాట్లాడుతూ.. వివేకానంద స్వాములు వారు తక్కువకాలం జీవించినప్పటికీ వారి ప్రేరణ సమాజానికి ఎల్లప్పుడు మార్గదర్శకమ ని తెలియజేశారు. ఆ తదుపరి అశోక్ నగర్ లోని స్వామి వివేకానంద పార్క్ లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలతో యోగ కేంద్ర సభ్యులు, మాజీ కార్పొరేటర్ సరిపోట రమణ, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## నిరుపేదల ఆకలి తీర్చడమే అన్నదాన కార్యక్రమ లక్ష్యం..



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 117 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ అసెంబ్లీ మాజీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఆర్ .ఓబులేసు,మూల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న టెంకాయల వేలం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని కరిడికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని బాచుపల్లి గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారి ప్రక్కన వెలసిన బాటసుంకలమ్మ ఆలయ ఆవరణలో ఈ నెల 15 గురువారం టెంకాయల బహిరంగ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ పర్వదినం రోజున నిర్వహించబోయే వేలం బాట సుంకలమ్మ ఆలయం వద్ద ఏడాది పాటు టెంకా యలు విక్రయించేందుకు బహిరంగ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు ఉదయం 15వ తేదీ 11గంటల నుంచి 12గంటలోపు రూ.500లు చెల్లించి రసీదు పోయింది వేలం పాటలో పాల్గొన్నారు. వేలాన్ని దక్కించుకున్న వారు పాడిన మెత్తంలో 50శాతం డబ్బులు చెల్లించి మిగిలిన సగం మొత్తాన్ని ఫిబ్రవరి 14వ తేదీ లోపు చెల్లించాలన్నారు. అంతేకాకుండా ఆలయ కమిటీ నిబంధనల మేరకు లావుటెంకాయ నిమ్మకాయ, అగరబంత్తిలు, పూలు కలిపి రూ.40లకు విక్రయించాలన్నారు అధిక ధరలకు విక్రయిస్తే వేలము హక్కును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, అర్చకులు పాల్గొన్నారు.

### బెంగుళూరు- విజయవాడ ఎకనమిక్ కారిడార్‌పై

# నాలుగు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల సృష్టి

›› మొదటి పేజీ తరువాయి

బుక్ ఆఫ్ రికార్డును తామే బద్దలు కొట్టడం విశేషం. క్రింద పేర్కొన్న నాలుగు అంశాల లో రాజ్ ఫత్ ఇన్ఫ్రాటెక్ ప్రయివేట్ లిమిటెడ్ వారు నేషనల్ హైవేస్ అథరిటీ ఆఫ్ ఇండియా పర్యవేక్షణ లలో నాలుగు గిన్నిస్ రికార్డులను సాధించారు. 24 గంటల్లో 28.89 లేన్ కిలో మీటర్ల మేర నిరంతరాయంగా బిటుమినస్ కాంక్రీట్ వేయడంలో రికార్డు. 24 గంటల్లో అత్యధి కంగా 10,655 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీట్‌నునిరంతరాయంగా వేయడంలో రికార్డు. 57,500 మెట్రిక్ టన్నుల బిటుమినస్ కాంక్రీ ట్‌నునిరంతరాయంగా వేయడంలో రికార్డు. 156 సింగిల్ లేన్ కిలోమీటర్ల మేర నిరంతరాయంగా రహదారి నిర్మాణం చేయడంలో రికార్డు ఇలా సాధించిన ఈ రికార్డులను ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో లండన్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులు న్యాయ నిర్ణేత నవీన్ పటేల్.. ప్రత్యక్షంగా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎంపీ బీకే పార్థసారథి, శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి మరియు వర్చువల్ గా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి సమక్షంలో గిన్నిస్ రికార్డులను ప్రకటించారు. ఈ రికార్డు ప్రతులను మంత్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్ పథ్ ఇన్ఫ్రాకాన్ ప్రయివేట్ లిమిటెడ్ నిర్మాణ సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జగదీష్ కదం కు అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్ర మంలో వర్చువల్ గా పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూరాజ్‌పథ్ ఇన్ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్సను సాధించడంలో నేషనల్ హైవేస్ అథరిటీ చేసిన అద్భుతమైన పనిని ప్రశంసించారు."గతంలో గిన్నిస్ రికార్డు అంటే ప్రజలు జర్మనీ, జపాన్, అమెరికా వంటి దేశాల గురించి మాట్లాడేవారు, కానీ ఇప్పుడు భారతదేశం ఈ రకమైన విజయాల ద్వారా ప్రపంచానికి తన సాంకేతిక నైపుణ్యాన్ని చాటి చెబుతోంది" అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ మాట్లాడుతూ శ్రీ భగవాన్ సత్య సాయి పుణ్యభూమి లో ఈ నాలుగు రికార్డులను సాధించడంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ జగదీష్ కదమ్ మాట్లాడుతూ ఈ ఘనతను సాధించడానికి సంస్థ చేపట్టిన వివిధ ప్రయత్నాలను, సవాలుతో కూడిన పనిని పూర్తి చేయడంలో అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందించినం దుకు ఇంజనీర్లు, కార్మికులు, ఎన్‌హెచ్ఏఐ, రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వ అధికారులందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ నాలుగు గిన్నిస్ రికార్డులకు శ్రీ సత్యసాయి జిల్లా వేదిక కావడం జిల్లా వాసులందరికీ గర్వకారణం అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని, సత్య సాయి జిల్లా మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ అధి కారులు, రాజ్‌పథ్ ఇన్‌ఫ్రాకాన్ ప్రైవేట్ లిమిటెడ్ ఇంజనీర్లు మరియు కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

– యువతకు దిశానిర్దేశం చేసిన గ్రంధాల అధికారి బాబా ప్రసాద్



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : భారతీయ యువతకు ఆదర్శప్రాయుడు, ఆధ్యాత్మిక చింతనాపరుడు స్వామి వివేకానంద 163వ జయం తి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బొమ్మనహాల్ గ్రంధాల అధికారి ఏ బాబా ప్రసాద్ వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుని సుప్రసిద్ధ నినాదం "లేవండి, మేల్కొనండి, గమ్యం చేరే వరకు విశ్రమించకండి" అనేది కేవలం మాటలు కావని, అవి ప్రతి యువకుడి గుండెల్లో జ్వలించాల్సిన స్ఫూర్తి అని అన్నారు. నేటి యువత సోమరితనాన్ని వీడి, ఆత్మవిశ్వాసంతో తమ కలలను సాకారం చేసుకోవాలని, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. యువతే దేశానికి వెన్నెముక ఆయన అన్నారు, భారతదేశం అత్యధిక యువశక్తి కలిగిన దేశమని, ఈ శక్తిని సరైన మార్గంలో మళ్ళించినప్పుడే వివేకానందుడు కలలుగన్న భారతావని సాధ్యమవుతుందని పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిరంతర కృషి ద్వారా అసాధ్యమైన దానిని సుసాధ్యం చేయవచ్చని ఆయన యువతకు ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో గ్రంథలయ పాఠకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకనంద జయంతి వేడుకలు.





కుందుర్పి( మేజర్ న్యూస్) స్వామి వివేకానందజయంతి వేడుకలను కుందుర్పి మండలంలో సోమవారం కన్నులపండుగ నిర్వహిం చారు.స్థానిక పశువైద్యశాల ఆవరణంలో స్వామి వివేకా నంద చిత్రపటానికి పూలమాల లు వేసి పూజలు నిర్వహిం చారు.అనంతరం పలువురు వ్యక్తులు మాట్లాడుతూ భారతీయ హిందూ సాంస్కృ తిని ప్రపంచానికి చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకానందాన్ని అని ఆయన దేశానికి అందించిన సేవలను కొనియాడారు.మండల పరిధిలోని కరిగానిపల్లి గ్రామంలో వివేకానంద స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో పలువురు యువకులు స్వామి వివేకానం ద జయంతివేడుకలను కన్నుల పండుగ నిర్వహించారు వివేకా నంద స్ఫూర్తి కేంద్రం గౌరవాధ్య క్షులు,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు తిప్పేస్వామి ఆధ్వర్యంలో పలురకాల ఆటల,పోటీలు మరియు క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో వివేకానంద స్ఫూర్తి కేంద్రం కమిటీసభ్యులు బొమ్మలింగప్ప,చంద్ర,చిరంజివి,చెన్నకేశవులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## జూనియర్ కాలేజ్ అతిథి అధ్యాపకుల నూతన కమిటీ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని జూని యర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్న అధ్యాపకులు అనంతపురం జూనియర్ కళాశాలలో సమావేశమై నూతన అతిథి అధ్యాపకులు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎన్. శరత్ బాబు మరియు జనరల్ సెక్రెటరీ హుస్సేన్ ముఖ్య అతిథులుగా పాల్గొని నూతన కార్యవర్గాన్ని నియమించడం జరిగింది. ఈ కార్యవర్గంలో అతిథి అధ్యాపకుల అధ్యక్షులుగా ఎస్. దేవిక దేవి, గౌరవ అధ్యక్షులుగా గంగాధర్, బెలుగుప్ప జూనియర్ కళాశాలలో పని చేస్తున్న ఎస్ చౌదన్న ఉపాధ్యక్షులుగా, జనరల్ సెక్రటరీగా జి అశోక్ కుమార్, భావన గీత కోశాధికారులుగా సి డబ్యూ. విజయ్ కుమార్, గంగిరెడ్డి, బెలుగుప్ప కళా శాలలో పనిచేస్తున్న శివయ్య, శైల బాయి, కమిటీ మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు.

## శెట్టూరు నూతన ఎస్సై సుమన్‌కు సన్మానం

శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు నూతన ఎస్సై సుమన్ ను ఎమ్మార్పీఎస్ ఉసిరిపాటి బ్రహ్మయ్య మాదిగ, జిల్లా తాలూకా మరియు మండల కమిటీ సభ్యులు మర్యాదపూర్వ కంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సాకే గురుమూర్తి మాదిగ, జిల్లా నాయకులు కనుకూరు ఎన్ ఆర్ శివ, శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొచ్చుపల్లి మచ్చప్ప, బొచ్చుపల్లి అనిల్, హుస్సేన్, అనిల్, కనుకూరు రవి, సిద్దేశ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి..

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని దివ్యాంగులు, హిజ్రాలకు ప్రభుత్వం ద్వారా సాధికారత, ఉపాధి కల్పన తదితర అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకున్నదని అర్హులందరూ ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగశీ చేసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా వికలాంగులు, హిజ్రా వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పిజిఆర్ఎస్ ప్రత్యేక శిబిరంలో జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ పాల్గొని 8మంది హిజ్రా ( జెండర్) లకు ఐడి కార్డులు మరియు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ హిజ్రా లకు పెన్షన్లతో పాటు గుర్తింపు కార్డులో రేషన్ కార్డుల పంపిణీ చర్యలను ప్రభుత్వం తీసుకున్నదని అలాగే పోటీ పరీక్షలకు అవసరమైన సబ్జెక్టు బోధనలతో పాటు డిజిటల్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ గైడెన్స్ మోటార్ షిప్ పై శిక్షణ అందిస్తారని ఉత్సాహవంతులు ప్రభుత్వ అవకాశాలను సద్వినియం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అర్చన, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు ఐటీఐ నారాయణస్వామి ఆదర్శం...

**- పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్న వారికి జేసీ ప్రశంస పత్రం ప్రధానం**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణ ప్రజలకు ఐటిఐ నారాయణస్వామి ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని సోమవారం ఒక ప్రకటనలో జేసీ తెలిపారు. ఇటీవల వెంకట సాయి ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ నారాయణస్వామి కళాశాల విద్యార్థులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. వీరిని తాడిపత్రి యువత,విద్యార్థులు అందరూ ఆదర్శంగా తీసుకోవాలని జేసీ తెలిపారు. ఈ విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత నిర్వర్తిస్తే పట్టణం పరిశుభ్రత సులువు అవుతుంది అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఈ విధంగా పరిసరాలు శుభ్రంగా ఉంచుకున్న విద్యార్థులకు, యువతకు జనవరి 14న ప్రభుత్వ కళాశాల మైదానంలో ప్రశంస పత్రం అందజేస్తామని తెలిపారు.

# ముందస్తు సంక్రాంతి వేడుకలు.



**కుందుర్పి(మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని ఆపిలేపల్లి అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు సోమవారం కన్నుల పండుగ నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు హిందూ సంప్రదాయ దుస్తుల్లో హాజరుకావడశీ, హరిదాసులు వేషధారిణిలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాలు పొంగించడం గోమాత, గంగిరెద్దు,చెరుకు గడలను ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా భోగి మంటలు వేసి వాటి చుట్టూ తిరుగుతూ విద్యార్థులు తల్లిదండ్రులు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఉల్లాసంగా ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం..

**నందమూరి వీరాభిమాని, ఎస్కేయూ విశ్రాంత రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** తెలుగు వారి ఆరాధ్య దైవం విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు జయంతిని (మే 28) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికార వేడుకగా జరుపుకోవటానికి నిర్ణయం తీసుకుంటూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసినందుకు ప్రపంచవ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారని నందమూరి వీరాభిమాని, ఎస్కేయూ విశ్రాంత రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్ బాబు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రికి పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

# కంది కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం పరుచుకోవాలని రైతు సోదరులందరికీ ఎమ్మెల్యే శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం మార్కెట్ యార్డ్ లో సోమవారం ఆయన కంది సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మూడు ప్రాంతాల్లో కంది కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం కనీస మద్దతు ధరను రూ.8వేలు నిర్ణయించగా, బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు రూ.6వేల నుంచి 6500 మాత్రమే ఉంటుందన్నారు. బహిరంగ మార్కెట్ లో కంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఆదనపు లబ్ధి చేకూరుతుందన్నారు. తెలియని దళారులకు లేకపోతే ప్రైవేట్ వ్యాపారులకు అమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా రైతు చెల్లించే డబ్బులు సురక్షితంగా, రక్షణగా ఉంటాయని వివరించారు. ప్రస్తుత సీజన్లో నియోజకవర్గంలో 16,319 హెక్టార్ల విస్తీర్ణంలో కంది సాగు చేయగా, 16.891 టన్నుల దిగుబడి వచ్చి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసిందన్నారు. గత సంవత్సరం రూ.22 కోట్లు కంది సేకరణ ద్వారా రైతులకు పంపిణీ చేశామన్నారు. ఈ సంవత్సరం రైతుల నుంచి భారీ ఎత్తున కందులు కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వరి ధాన్యంతో పాటు మొక్కజొన్న, కందుల కొనుగోల కేంద్రాలను ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ఈ ఏడాది గతంలో కన్నా ముందుగానే 20 పైగా ధాన్యం సేకరణ కేంద్రాలను రాయదుర్గం నియోజకవర్గంలో ఏర్పాటు చేయించి ఇప్పటి దాకా 25 వేల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు తెలిపారు. రూ.61 కోట్లు రైతుల ఖాతాలకు జమా చేయించామన్నారు. రైతులకు వారం నుంచి పది రోజులోగా డబ్బు చెల్లించడానికి మార్క్ఫెడ్ అధికారులు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెలుగుప్ప మండలంలో లీగల్ మెట్రాలజీ అధికారి తనిఖీలు

### దుకాణదారులకు రూ.23,000లు అపరాధ రుసుము వేసిన అధికారి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలోని బెలుగుప్ప, వెంకటాద్రి పల్లి, శిర్పి, గుండ్లపల్లి గ్రామాలలో లీగల్ మెట్రాలజీ అధికారి వైజి శంకర్ దుకాణాలు, బేకరీ, హార్డ్వేర్ షాపుల్లో సోమవారం తనిఖీ చేయడం జరిగింది. అనంతరం లీగల్ మెట్రాలజీ అధికారి మాట్లాడుతూ బెలుగుప్ప గ్రామంలోరెండు హార్డ్వేర్ షాపుల్లోను ఎలక్ట్రానిక్ కాటాలు ముద్ర లేకుండా రెండు సంవత్సరాల నుండి ఉండడంతో, ఒక్కొక్కరికి రూ.5000లు ప్రకారం రూ.10,000లు అపరాధ రుసుం వేయడం జరిగిందని, అలాగే బేకరీలో మెట్రాలజీ చట్టం ప్రకారం ఉండవలసిన వివరాలు లేకపోవడంతో కేస్ నమోదు చేసి రూ.3000లు అపరాధ రుసుము వేయడం జరిగింది. బెలుగుప్ప రెండు కిరాణా షాపుల నందు ఆయిల్ డబ్బాలకు తూకాలు మరియు ఇతరత్రా వివరాలు లేకుండా ఉండడం వలన షాపుకు ఐదు వేల రూపాయలు వంతన పదివేల రూపాయలు అపరాదరుసుము వేయడం జరిగింది. వెంకటాద్రి పల్లి, శిర్పి ,గుండ్లపల్లి గ్రామాలలో రైతుల అమ్ముతున్న కందులు, మొక్కజొన్న పంటల తూకాలను పరిశీలించడం జరిగిందని, కానీ దళారుల ముందు జాగ్రత్తతో ఎటువంటి తూకాలు వేయడం లేదు, కావున వారిని రైతుల వద్ద నుండి అధిక మొత్తంలో(క్వింటాల్ కు మూడు కేజీలు) వరకు కందులు, మొక్కజొన్న మోసం చేయుచున్నారు పైన పేర్కొన్న గ్రామాలను సోమవారం పరిశీలించడం జరిగింది. ఈ గ్రామాల్లో ఎటువంటి దళారులు ధాన్యం తూకాలు వేయడం లేదని తెలిపారు. ఎవరైనా ఇటువంటి మోసాలకు పాల్పడితే వారిని లీగల్ మెట్రాలజీ చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని మరియు ప్రతి ఒక్కరు దళారీలు తమ పంచాయితీ నందు రిజిస్ట్రేషన్ తప్పుకోకుండా ఉండవలెననీ, ఎలాంటి పంచాయతీ వారి వ్యాపార అనుమతులు లేకుండా దళారులు వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, పంచాయితీ వారి వ్యాపార అనుమతులు లేకుండా ఉన్న వాహనాలు గాని, దళారుల వాహనాలు గాని జప్తు చేయబడునని లీగల్ మెట్రాలజీ అధికారి వైజి శంకర్ (గుంతకల్ డివిజన్) దళారులను హెచ్చరించడం జరిగింది.



### కేజీబీవీలో ఖాళీగా వున్నా ఉద్యోగాలకు

# దరఖాస్తులు ఆహ్వానం

### మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్.

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాల యందు కేంద్ర,రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా నిర్వహించబడుతున్న కస్తూర్బాబాలికల విద్యాలయం లో ఖాళీగా ఉన్న, అసిస్టెంట్ కుక్,ఏఎన్ఎం, ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్ ఒక ప్రకటనలో సోమవారం విలేకరులకు తెలియజేశారు. ఉద్యోగాలభర్తీకి సంబంధించి వివరాలనుఎంఈఓ మహమ్మద్ గౌస్,వెల్లడించారు. కాళీ పోస్టులను ఔట్సోర్సింగ్ పొరుగు సేవల,ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థులు 2026 జనవరి 12 నుంచి 2026 జనవరి 23 తేదీలోపు దరఖాస్తులు,సమర్పించాలని గుర్తు చేసారు, అసిస్టెంట్ కుక్ ఏఎన్ఎం పోస్టులకు సంబంధించి దరఖాస్తు నమూనా, విద్యార్హత వివరాలు, గౌరవ వేతనం, కేజీ బీవీల వారీగా కాళీ పోస్టుల సంఖ్య, ఖాళీల రోస్టర్ పాయింట్లు, ఇతర వివరాలు హెచ్ టీటీపీ://ఎస్ఏఎంఏ జిఆర్ఏ ఎస్స్ప్రెచ్ఐకెహెచ్ఎటిపి. బిఎల్ఎజిఎస్పిఓటి. సిఓఎం లో పొందుపరిచినట్లు ఆయన తెలియజేశారు. పూర్తిచేసిన దరఖాస్తులను జిల్లా యూనిట్ గా పరిగణించే పోస్టులకు సమగ్ర శిక్ష కార్యాలయంలో ను, మండల యూనిట్ గా పరిగణించే పోస్టులకు మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.



# కేజీబీవీలో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల మండలంలో కేజీబీవీల్లో ఖాళీల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ ను విడుదల చేశారు. ఈ మేరకు ఎస్.ఎస్.ఏ అదనపు ప్రాజెక్ట్ సమన్వ యకర్త టి.శైలజ, జీసీడీఓ కవిత సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారని ఎంఈఓ నరసింహరాజు తెలియజేశారు.కస్తూర్బా బాలికా విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న భోదన, భోధనేతర సిబ్బంది పోస్టులను ఔట్ సోర్సింగ్ (పొరుగు సేవల ) ప్రాతిపదికన భర్తీ చేస్తున్నట్లు వివరించారు. ఈ పోస్టులకు కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులని పేర్కొన్నారు. ఆయా పోస్టులకు ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థుల నుంచి ఈ నెల 12 నుంచి 23వ తేదీ వరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు.మండల వ్యాప్తంగా టైప్ 3లో ఏఎన్ యం 1,అటెండర్ 1,టైఫ్ 4 నందూ వార్డెన్ 1,పార్టటైమ్ ఇనెస్పెక్టర్ 1,అసిస్టెంట్ కుక్ 1 పోస్టులు ఖాళీగా వున్నట్లు తెలియజే శారు. ఇందులో అటెండర్, అసిస్టెంట్ కుక్ పోస్టులకు సంబంధించిన దరఖాస్తులు శింగనమల మండల విద్యాశాఖ ఎంఈఓ కార్యాలయంలో అందజేయాలని తెలియజేశారు. ఏఎన్ యం, వార్డెన్ ,పార్టటైమ్ ఆనెస్పెక్టర్ పోస్టుల దరఖాస్తులు అనంతపురంలోని సమగ్రశిక్ష కార్యాలయంలో అందజే యాలని తెలియజేశారు. ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల సమర్పించాలని స్పష్టం చేశారు. గడువు ముగిసిన తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించేది లేదన్నారు.

# సంక్రాంతి హంగామా పల్లెల్లో పండగ వాతావరణం

**గుడిబండ మేజర్ న్యూస్:** సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది పట్టణం నుంచి పల్లెటూర్లకు భోగి పండుగ మకర సంక్రాంతి కనుమ పండుగ అంగరంగ ముస్తఫ్ అవుతున్న పల్లెల్లో చుట్టాలు కలయిక చిన్ననాటి స్నేహితులు హంగామా సంక్రాంతి సందర్భంగా ముగ్గులు క్రీడలు మరిన్ని హంగామా తో సంక్రాంతి సంబరాలలో పల్లెల్లో ఆనందంగా గడుపుతూ ప్రజలకు ముఖ్యంగా రైతులందరికీ ప్రత్యేక సంక్రాంతి శుభాకాంక్షలు.



## శ్రీవారి భక్తుల గిరి ప్రదర్శన

**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకొని సోమవారం స్వామి వారి భక్తులు కదిరి కొండ చుట్టూ గిరి ప్రదర్శన చేశారు. మొదటగా కదిరి కొండ వద్ద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ఆపై భక్తులు గిరి ప్రదర్శన నిర్వహించారు. గిరి ప్రదర్శనలో పాల్గొన్న మహా మంగళహారతిని దర్శించుకుని ప్రదర్శన మొదలు పెట్టడం.. సందర్భంగా గోవింద నామస్మరణ చేస్తూ భక్తులు కదిరి కొండ చుట్టూ ప్రదర్శన చేశారు భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ప్రసాదాలతో పాటు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లను, కదిరి పట్టణానికి చెందిన శ్రీనివాసులు, రమేష్ రెడ్డి వీర శేఖర్ వెంకటేష్ తదితరులు భక్తులకు అల్పాహారం సైతం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు పిల్లలు పాల్గొన్నారు. ప్రతి నెల స్వాతి నక్షత్రం సందర్భంగా గిరి ప్రదర్శన కార్యక్రమానికి అశేషంగా భక్తులు తరలివస్తున్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఈదులకుంటపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో నసీమా తనిఖీ చేసి, అంగన్వాడీ కేంద్రం నందు రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారాన్ని సకాలంలో పంపిణీ చేయాలని పలు సలహాలు సూచనలు ఇచ్చారు. రోజువారీగా కేంద్రాన్ని శుభ్రపరచాలని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు భూమిపూజ



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం మున్సిపాలిటీకి వివిధ రూపాల్లో రూ.10.15 కోట్ల నిధులను మంజూరు చేయించామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ఒకటో వార్డులో సోమవారం ఆయన సీసీ రోడ్డు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణంలో 84పనులు ప్రారంభించి 32 పూర్తి చేయగా,మరో 42 వివిధ దశల్లో ఉన్నాయన్నారు. నేడు ఒకటవ వార్డులో రూ.9.15 లక్షల విలువైన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సరఫరా పైప్ లైన్ విస్తరణ, తదితర పనులు చేపట్టామన్నారు. ఇదే కాకుండా అమృత్ పథకం కింద రూ.78 కోట్లతో మంచినీటి సరఫరా కార్యక్రమం చేపట్టబోతున్నట్లు వివరించారు. రాయదుర్గం పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పట్ల పట్టణ వాసుల్లో ఆనందం వ్యక్తం వ్యక్తం అవుతుందన్నారు. పట్టణ ప్రజల అవసరాలు తీర్చడానికి, సౌకర్యాలు మెరుగుపరచడానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తుతొందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి పార్టీలు మున్సిపల్ పాలక మండలి ఏర్పాటు తో మరిన్ని నిధులను తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

## దైవ కార్యానికి దాతృత్వం, బ్రహ్మోత్సవాలకు విరాళం



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణం లో వెలసిన శ్రీ పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాలకు,ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ సలహాదారులు తలారి సోమశేఖర్ గౌతమి, ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ వీరు 50,000/- రూపాయిలు విరాళముగా ఇచ్చారు.వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీ పట్టాభి రామస్వామి వారి కృపాకటాక్షలు ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ స్వామి వారిని కోరుకొన్నారు. ఈ నగదు ను ఆలయ కమిటీ కి సమర్పించారు.ఈ కార్యక్రమం లో సునీల్, ప్రదీప్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కదిరిలో కార్డెన్ సెర్చ్

- నిజాంవలీ కాలనీలో అసాంఘిక కార్యకలాపాలు.. అనుమానిత నివాసాలు తనిఖీలు
- ధ్రువపత్రాలు సరిగా లేని 65 ద్విచక్రవాహనాలు, 16ఆటోలు స్వాధీనం
- గంజాయి, డ్రగ్స్ వంటి వాటిపై ఉక్కుపాదం
- కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి





**కదిరి, మేజర్న్యూస్ :** శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్కుమార్ ఆదేశాల మేరకు సోమవారం తెల్లవారుజామున 4గంటలకే కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి, పట్టణ సీఐ డివి నారాయణరెడ్డితో పాటు సుమారు 120 మంది స్పెషల్ పార్టీ, పోలీసులు పట్టణంలోని నిజాంవలీ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ అనంతరం డీఎస్పీ శివనారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిజాంవలీ కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. రౌడీ షీటర్లు, ట్రబుల్ మోంగర్స్ అనుమానిత ఇళ్లలో క్షుణ్ణంగా తనిఖీలు వివిద కేసులలో ఉన్న వారికి గట్టిగా కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. మీ ప్రవర్తనలోమార్పు రావాలని లేదంటేకఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించామన్నారు. ప్రతి ఇంటిలో నివశిస్తున్న వ్యక్తులు, వారి వివరాలు, ఆధార్కార్డులను తనిఖీలు చేయడం జరిగిందన్నారు. అలాగే శాంతిభద్రలతో పరిరక్షణలో పరిరక్షణలో భాగంగానే ఈ తనిఖీలు చేయడం జరిగిందన్నారు. కార్డెన్ సెర్చ్లో సరైన దృవపత్రాలు లేని 65 ద్విచక్ర వాహనాలు, 16 ఆటోలను స్వాధీనం చేసుకొన్నట్లు డీఎస్పీ తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే దృవపత్రాలు కలిగి వుండాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు సాంప్రదాయక్రీడలు వంటి పోటీలను చట్ట పరిధిలో నిర్వహించుకోవాలని,పేకాట, కోడిపందాలు వంటి జూద క్రీడలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడుతామని డీఎస్పీ హెచ్చరించారు. ఎక్కడైనా పేకాట, కోడిపందం ఆడుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు డీఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ పీయూసీ సీఐ శివరాముడు, కదిరి పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- సమిష్టి కృషి తోనే సాధ్యం
- టీడీపీ గ్రామ కమిటీ సమావేశంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి

**తనకల్లు, మేజర్ న్యూస్ :** గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సమిష్టిగా పని చేయాలని టీడీపీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవాలయం వద్ద నిర్వహించిన టీడీపీ గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు.గ్రామాల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ తనకల్లు ప్రభుత్వ ఆస్పత్రిని 30 పడకల నుంచి 100 పడకల ఆస్పత్రిగా విస్తరణ,రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ మంజూరు,విద్యారంగంలో ముందడుగు కోసం తనకల్లు లో డిగ్రీ కళాశాల ఏర్పాటు, ప్రయాణికుల సౌకర్యార్థం తనకల్లు రైల్వే స్టేషన్లో ఎక్స్ప్రెస్ రైళ్లకు నిలుపుదల కల్పించాలి, అలాగే ముస్లిం సోదరుల సంక్షేమం కోసం మండల కేంద్రంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ మంజూరు, నిరుపయోగంగా మారిన ధోబిఘాటుకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి, తనకల్లు నుంచి గోళ్లవారిపల్లి మీదుగా చీకులగుట్ట వరకు తారు రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని, బత్తినివారిపల్లి రోడ్డులో చెరువు కట్టపై రోడ్డు మరమ్మతులు చేపట్టాలని తెలిపారు. పరాకువాండ్లపల్లి వద్ద పౌరసరఫరాల గోడౌన్ వరకు సీసీ రోడ్డు ఏర్పాటు, పెద్దకడపల్లివారిపల్లిలో తాగునీటి బోరు ఏర్పాటు, వీటన్నిటితో పాటు పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ముందుకు సాగేందుకు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సహకారంతో పరిష్కారదశగా ముందుకు సాగుదామని తెలిపారు.ఈ సమావేశంలో టీడీపీ మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, బడా కోటిరెడ్డి, దేశాయి ప్రభాకర్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జ్ పి.జి. మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి , దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, బాలప్ప, మంజునాథ్, రమణారెడ్డి, శోభా రాణి, వార్డు మెంబర్ దామోదర,నారాయణరెడ్డి, దారం సుధాకర్, ప్రతాప్ రెడ్డి, రామాంజులు రెడ్డి, బాలకృష్ణ, మాధవ రెడ్డి, రెడ్డీఖాన్, దస్తగిరి, కుల్లాయప్ప, చిన్నప్ప, చంద్ర, ఓబులేసు, శ్రీనివాసులు, బూత్ కన్వీనర్లు నారాయణ స్వామి, దేగానిపల్లి, శంకర్ నాయుడు, రవీంద్ర రెడ్డి, రమేష్, రమణ, శ్రీరాములు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో ఉత్సాహంగా ముగ్గుల పోటీలు..

## పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలు




**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ బిల్డర్ సాయి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ముగ్గుల పోటీలలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పుట్టపర్తి పట్టణ సమీపంలోని సాయి రమేష్ కు చెందిన విల్లాస్ ప్రాంగణంలో సోమవారం ముగ్గుల పోటీలు జరిగాయి. పుట్టపర్తి పట్టణంతోపాటు సమీప గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో రిజిస్టర్ చేసుకొని ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. వివిధ రకాల రంగులతో కూడిన చిత్రాలను మహిళలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు వేశారు. దాదాపు 500 మంది మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొని పెద్ద సంఖ్యలో ముగ్గులు వేయగా పలువురు న్యాయ నిర్ణేతలు ముగ్గులు బాగా వేసిన 20 మందిని ఎంపిక చేశారు. వారిలో ప్రథమ బహుమతికి లలిత అనే మహిళ ఎంపిక కాగా ఆమెకు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా లక్ష రూపాయల చెక్కును నిర్వాహకులు సాయి రమేష్ అందజేశారు. అదేవిధంగా సాకే రామలక్ష్మి అనే మహిళకు ద్వితీయ బహుమతి ద్వారా 50,000, బుక్కపట్నం మండలంలోని జానకంపల్లి గ్రామానికి చెందిన జయశ్రీ అనే మహిళకు మూడో బహుమతి ద్వారా 25 వేల చెక్కును అందజేశారు. మరో 17 మంది మహిళలకు ప్రోత్సాహక బహుమతుల ద్వారా 5000 రూపాయల చొప్పున అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు ఒక బహుమతిని అందజేసినట్టు నిర్వాహకులు సాయి రమేష్ పేర్కొన్నారు. సంక్రాంతి ముగ్గుల పోటీల సందర్భంగా వివిధ రకాల వేషధారణలతో నిర్వహించిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంప్రదాయబద్ధంగా గతం నుంచి వస్తున్న కళలు అంతరించిపోకుండా వాటికి జీవం పోసే విధంగా పోటీలు నిర్వహించిన నిర్వాహకులు సాయి రమేష్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు పలువురు అభినందించారు.

# భూసమస్యల పరిష్కారంలో వేగం పెంచండి

**- గత ప్రభుత్వ నిర్వాకం వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు**
**- ధర్మవరం ఆర్డీఓని కలిసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత**






**శ్రీసత్యసాయి జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజక వర్గంలోని మూడు మండలాల పరిధిలో ఉన్న భూసమస్యలకు వేగంగా పరిష్కారం చూపించాలని ధర్మవరం ఆర్డీఓకు ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు. భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై ధర్మవరం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి ఆమె వెళ్లారు. ఆర్డీఓ మహేష్ ను కలిసి ప్రస్తుతం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ నేపథ్యంలో రైతుల నుంచి వస్తున్న విజ్ఞప్తులను వివరించారు. భూ వ్యత్యాసాలు, భూ వర్గీకరణ, విస్తీర్ణంలో మార్పులు, చేర్పులు సర్వే నంబరు తప్పిదాలు, జాయింట్ ఎల్పీఎంలు, మిగులు భూములువంటి వాటి గురించి వివరించారు. ఈ సమస్యల పరిష్కారంపై తహసీల్దార్లు, వీఆర్ఓలు ఇతర సిబ్బంది వేగంగా పని చేసేలా చూడాలని కోరారు. రైతులకు వీటిపై అవగాహన కల్పిస్తూ.. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. దీనిపై ఆర్డీఓ కూడా సానుకూలంగా స్పందించారు. కొన్నింటికి అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఆర్డీఓ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ భూఆధారిత సమస్యల పరిష్కారంపై ఈ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందన్నారు. అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేయాలని ఇప్పటికే రెవెన్యూ మంత్రికి విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. గత ప్రభుత్వంలో రీసర్వే పేరుతో భూముల రికార్డులను అస్తవ్యస్తం చేశారన్నారు. పైగా తన సొమ్ము ఏదో ఇచ్చినట్టు పాసుబుక్కుల్లో జగన్ రెడ్డి తన ఫోటో వేసుకున్నారని విమర్శలు చేశారు. ఆ రోజు ఐఏఎస్ లు ఎందుకు దీనికి అడ్డు చెప్పలేదో అర్థం కావడం లేదన్నారు. మా ప్రభుత్వం వచ్చాక సమస్యల్ని పరిష్కరిస్తూ రాజముద్రతో పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు. గతంలో జరిగిన తప్పుల్ని సరి చేస్తున్నామని.. ఇది రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జాయింట్ గా ఉన్న భూముల విషయంలో రైతులు ఒక నిర్ణయానికి రావాలని.. వీటిపై పంతంతో ఉంటే మీ పేరుతో ఎక్కువ భూములు చూపిస్తాయన్నారు. దాని వలన మీకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందకపోవచ్చని అన్నారు. పరస్పరం అంగీకారంతో మీరు అధికారుల వద్దకు వెళ్తే.. మీరు మీకున్న పొలం ప్రకారం పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే సునీత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, దండు ఓబులేసు, బీబీ , పనికుమార్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాడిమర్రి మండలంలో పంటకోత ప్రయోగాల నిర్వహణ..

తాడిమర్రి మేజర్ న్యూస్ :- మండలంలో ప్రభుత్వ పంట భీమా పథకాల అమలులో భాగంగా పంటకోత ప్రయోగములు విస్తృతంగా నిర్వహించడమైంది. మండలంలోని పిన్నదరి , మరవపల్లి అగ్రహారం , నిడిగల్లు , కునుకుంట్ల , కొండమనాయనిపాలెం , పెద్దకోట్ల , తిరుమలాపురం , తాడిమర్రి , సి.సి.రేవు గ్రామాలలో మొత్తం 26 కంది పంటకోత ప్రయోగములు చేపట్టారు.అదేవిధంగా వేరుశనగ పంటలో 12, వరి పంటలో 4 పంటకోత ప్రయోగములు నిర్వహించడమైంది. వీటిలో వేరుశనగ పంటను వాతావరణ ఆధారిత భీమా పథకం కింద, కంది మరియు వరి పంటలను దిగుబడి ఆధారిత భీమా పథకంలో భాగంగా నిర్వహించారు. రైతులకు నష్ట పరిహారం సక్రమంగా అందించేందుకు ఈ ప్రయోగములు కీలకంగా ఉపయోగపడతాయని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల గణాంక అధికారి సౌమ్య, మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్, వ్యవసాయ విస్తరణ అధికారి



వైష్ణవి, భీమా కంపెనీ అధికారి చంద్రమోహన్, రైతు సేవా కేంద్ర సిబ్బంది, సంబంధిత అధికారులు ,రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వ భీమా పథకాల ద్వారా రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ పంటకోత ప్రయోగములు నిర్వహించామని, అధికారులు తెలిపారు.

### ప్రతి మహిళకు ఒక పని..

## స్వయంగా ఆదాయం ఉండాలి

**-ఆ దిశగా మహిళలు అడుగు వేయాలన్న ఎమ్మెల్యే పరిటాల సునీత**
**-రామగిరిలో 400మందికి కుట్టుమిషన్లు పంపిణీ**

చెన్నె కొత్తపల్లి( మేజర్ న్యూస్ మహిళకు ఒక పని వచ్చి ఉండాలని.. వారు స్వయంగా ఆదాయం అర్జించే విధంగా ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇన్ఫిన్స్ చారిటబుల్ ఫౌండేషన్ (ఐసీఎఫ్) సంస్థ ఆధ్వర్యంలో కిట్టుమిషన్ల పంపిణీ కార్యక్ర మంలో ఆమె పాల్గొన్నారు. రామగిరి మండల కేంద్రంలో జరిగిన ఈ



కార్యక్రమంలో గ్రామ స్వరాజ్యం సంస్థ ప్రతినిధి శ్రీనివాస్, ఐసీఎఫ్ ఛైర్మన్ సూగేపల్లి విజయ్ కిశోర్, చల్లా కిషోర్ చౌదరి, వన్నూరు స్వామి, సరస్వతి తదితరలు పాల్గొన్నారు. మొత్తం 400మంది మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కుట్టుమిషన్లు అందజేశారు. మహిళలు స్వయంగా ఉపాధి పొందే విధంగా ఏదో ఒక పని కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఐసీఎఫ్ చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పదన్నారు. ఇప్పటికే ఆత్మకూరు మండలంలో 2వేల మిషన్లు, రాప్తాడులో 800మంది మహిళలకు మిషన్లు అందజేశారన్నారు. వీటిని తీసుకున్న మహిళలు వాటిని పక్కన పెట్టకుండా.. ముందుగా ఇంట్లో వారి దుస్తులు కుట్టడం దగ్గర నుంచి పని మొదలు పెట్టాలన్నారు. కిట్టుమిషన్లలో ప్రతిభ సాధించగలిగితే రోజు వెయ్యి నుంచి 15వందల వరకు సంపాదించవచ్చన్నారు. ప్రభుత్వంతో కలసి ఇలాంటి సంస్థలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలు ఆర్థికంగా బాగుండాలన్న ఉద్దేశ్యంతో మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అన్నింటా వారిని భాగస్వామ్యం చేస్తోందన్నారు. దాదాపు అన్ని పథకాలు వారి పేరు మీద ఉండేలా చేస్తోందన్నారు. మరోవైపు ఈ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తోందని.. మా ప్రాంతంలో కూడా అవసరం ఉన్న వారికి సైకిళ్లు ఇవ్వాలని కోరారు. గ్రామ స్వరాజ్య సంస్థతో పాటు ఐసీఎఫ్ ను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు

గోరంట్ల, మేజర్ న్యూస్ : హిందూ ధర్మం పరిరక్షకుడు హిందూ ధర్మాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహొన్నత వ్యక్తి శ్రీ స్వామి వివేకానంద జయంతి వేడుకలు స్థానిక హిందూ సంఘాలు బిజెపి నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ నాయకులు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు ఆయన జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, శ్రీ సత్యసాయి జిల్లా జాతీయ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీ గోరంట్ల మోహన్ సురేష్, మేదర శ్రీనివాసులు, సింగల్ విండో డైరెక్టర్ పూల గంగాధర్, వెంకటాచలం, కాచర్ల హరీష్, భజంత్రీ శంకర, కాటేపల్లి నరేష్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించండి

**-మరూరు పి ఎ సి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ**



**రాప్తాడు మేజర్ న్యూస్** :రైతులకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సహకార సంఘం కమిటీ సభ్యులకు సూచించారు. సొసైటీ చైర్మన్ గోపాల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మరూరు పి ఎ సి ఎస్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహకార సంఘం కమిటీ సభ్యులు రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ గంగాధర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఐసిడిఎస్ కోఆర్డినేటర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**- దరఖాస్తుకు ఈనెల19 చివరి తేదీ - ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి ఐసిడిఎస్ జిల్లా కోఆర్డినేటర్ పోస్ట్ కు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ ప్రమీల పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ బ్యాంకు సహాయంతో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజితంగా అమలవుతున్న ఐసిడిఎస్ వ్యవస్థను బలోపేతం చేసి, పోషణ స్థాయిని మెరుగుపరచే నేషనల్ న్యూట్రిషన్ మిషన్ (ఎన్ఎన్ఎం/ పోషణ్ అభియాన్) ప్రాజెక్టు ఏర్పాటుచేసిందన్నారు. ఈ ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న జిల్లా కోఆర్డినేటర్ పోస్టు భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నియామకం కాంట్రాక్ట్ ప్రాతిపదికన నిర్వహించబడుతుందని ఆమె వెల్లడించారు.ఈ ఉద్యోగానికి సంబంధించిన దరఖాస్తులను తేది: 12-01-2026 నుండి 19-01-2026 వరకు స్వీకరిస్తామని పేర్కొన్నారు. అభ్యర్థుల వయోపరిమితి 2025 జూలై 1 నాటికి 25 సంవత్సరాలు పూర్తి చేసి, 42 సంవత్సరాల లోపు ఉండవలెనని తెలిపారు. ఎస్.సి. మరియు ఎస్.టి. అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు 5 సంవత్సరాల వయోసడలింపు కల్పించబడుతుందని స్పష్టం చేశారు. జిల్లాలో మహిళలు, చిన్నపిల్లల పోషణాభివృద్ధి, ఐసిడిఎస్ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో జిల్లా కోఆర్డినేటర్ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు.

## అందరూ కలిసికట్టుగా ఉండాలి - రూరల్ సీఐ



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోగల కంచి సముద్రం పంచా యతీ బయ్యనపల్లి, బసవన్నపల్లి గ్రామంలో సీఐ జనార్ధన్, ఎస్సై నరేంద్ర ప్రజలకు పలు అంశాలపై ప్రజలతో చర్చించడం జరిగింది , ఈ చర్చ లో సీఐ ప్రజలతో మాట్లాడుతూ అనవసరంగా గొడవలకు పోరాదని, రోడ్డు ప్రమాదాలు, మహిళలతో ప్రవర్తన, భూతగాదాలు, దొంగతనాల వంటిపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు , గ్రామాల్లో అందరూ కలిసికట్టుగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన నూతన కమిటీ సభ్యులు



**రాప్తాడు మేజర్ న్యూస్** :సత్యసాయి జిల్లా తెదేపా పార్టీ నూతన జిల్లా కమిటీలో నియోజకవర్గం నుండి తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శిగా బండమీద పల్లికి చెందిన బోయ వెంకట రాముడు , అధికార పార్టీ ప్రతినిధిగా పాలచర్ల కు చెందిన ముత్యాలప్ప నియమింపబడ్డారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే పరిటాల సునీతను తెదేపా నాయకుల ఆధ్వర్యంలో గజమాలతో వారు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# నిరుపేదల కడుపు కొట్టేందుకు బీజేపీ యత్నం

## ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలి

### డిసిసి అధ్యక్షులు కె ఎస్ షానవాజ్ డిమాండ్



శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి పేరు మార్చడం ముమ్మాటికి కుట్రే అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.ఎస్. షాన్ వాజ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మధుసూదన్ రెడ్డిలు ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి పేరుమార్పుపై పుట్టపర్తి లోని మున్సిపల్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేపట్టారు. డిసిసి అధ్యక్షులు కె.ఎస్ షనవాజ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టి నేడు దేశంలో ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే దానికి కారణం జాతిపిత మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ లాంటి మహోన్నతమైన యోధులే కారణమని వారు కొనియాడారు. మహాత్మాగాంధీ గుర్తుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 2006లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరిట నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలని కరువు నుండి వారిని కాపాడాలని పథకాన్ని ప్రవేశపెట్టి 100 రోజు ల పనిదినాన్ని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. అడ్డదారుల్లో అధికారంలో చలామణి అవుతున్న బిజెపి కూటమి జాతిపితను ఆగౌరవ పరిచేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుమార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 90 శాతం కేంద్ర ప్రభుత్వం 10 శాతం రాష్ట్ర ప్రభు త్వం వాటాల నిష్పత్తి తో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధిహామీ పనుల్ని ప్రారంభించగా ప్రజలకు ఎంతో మేలు చేకూరిందన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా 60 శాతం మాత్రమే నిధులను కేంద్రం భరిస్తుందని 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని షరతు పెట్టడం వల్ల పథకం మొత్తమే ప్రమాదంలో పడిందన్నారు. ఇది దురుద్దేశ పూర్వకంగా ప్రజలను వంచించడానికి పథకానికి పేరు మార్చి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్డీఏ కూటమి పరిపాలన ఎన్నాళ్లు లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ప్రజల్లో ఇప్పటికే తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని వారు తెలిపారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బుద్ధితెచ్చుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగిస్తూ జాతిపిత మహాత్మాగాంధీ పేరుతోనే కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నష్టం కలిగిస్తున్న కూడా కూటమిలో ఉన్న చంద్రబాబు మోడీని నీలాదీయకపోవడం సిగ్గు చేటన్నారు. నిరసన కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు కోటసత్యం, ధర్మవరం మాజీ ఇంచార్జ్ అశ్వర్థనారాయణ, పీసీసీ సభ్యులు నిసార్, కాటమయ్య, గౌస్ భాష, భరణి,బాబు, బెల్లంనజీర్, చంద్రకాంత్, సురేంద్ర పీసీసీ సభ్యులు నిసార్, కాటమయ్య, అనిల్, అల్లబాకాష్, పరేష్, సమీఉల, హాలీం, ఖలిం, తాహిర్ జిల్లా నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## గ్రామీణులందరూ సోదరభావంతో మెలగాలి

– సిఐ శివరాముడు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శాంతి భద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాలకు, ఘర్షణలకు పాల్పడకుండా గ్రామీణ ప్రజలందరూ సోదర భావంతో శాంతి సామరస్యాలతో మెలగాలి, చట్టాలను అతిక్రమించి రాదని సోమవారం మండల పరిధిలోని నల్ల చెర్లోపల్లి గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పట్టణ సీఐ శివ రాముడు పేర్కొ న్నారు. గ్రామాల్లో వ్యక్తిగత, వర్గ కక్షలకు పాల్పడకుండా శాంతి సామరస్యంతో మెలగాలని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు, శాంతి భద్రతల విఘూతానికి, చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు, నాటు సారా తయారీ వంటివి చేపట్టిన చర్యలు చేపడతామని, సమాజ శాంతికి విఘూతం కల్పించే చర్యలకు తరచూ పాల్పడిన వారిని గుర్తించి బహిష్కరణ చర్యలు చేపడతామన్నారు, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్న, నాటు సారా, మత్తు పదార్థాల తయారీ విక్రయాలకు పాల్ప డుతున్న, బాల్య వివాహాలు, గృహ హింసకు పాల్పడుతున్న పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్, ఫొక్సో చట్టం, ట్రాఫిక్ నిబంధనలు, బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణా చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, స్థలాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి ఆలయం వద్ద వేలంపాట



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం శ్రీ పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామి దేవస్థానం యందు సోమవారం టెంకాయలు, పూజా సామాగ్రి, పూల హారాలు విడి పూలు, బొమ్మలు దారాలు విక్రయినకు కొనుహక్కునకు శ్రావణ మాసం మినహాయించి వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో టెంకాయలు పూజా సామాగ్రి (పి. గంగులప్ప 3,80, 000/-) పూల హారాలు (జి. హరినాథ్ 33,000/-) బొమ్మలు దారాలు విక్రయించు కొను హక్కును ( ఎం. ప్రబాకర్ రూ.67,000) విక్రయాల హక్కును పొందారు. ఆలయ ఈఓ ఎన్. ప్రసాద్, దేవాదాయ శాఖ పుట్టపర్తి ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారత యువశక్తికి స్ఫూర్తి

# స్వామి వివేకనంద జయంతి

### - యువతకు దిశా నిర్దేశం చేసిన మహానుభావుడు స్వామి వివేకానంద

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :- భారతదేశంలోని యువతకు మార్గనిర్దేశనం చేసి స్ఫూర్తి ప్రధాతగ స్వామి వివేకానంద నిలిచారని అలాంటి మహానుభావుడి జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకోవడం మనందరి అదృష్టమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు..ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనల మేరకు సోమవారం ప్రజావేదికలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆ మహనీయుడి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన టీడీపీ సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి, మున్సిపల్ చైర్మన్ తలారి గౌతమి, కర్లకుంట రామాంజనేయులు టీడీపీ జిల్లా పార్లమెంట్ కార్యదర్శి షామీర్, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు, గొర్ల గోవిందరాజులు, మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, డిష్ మురళి, తదితరులు పాల్గొన్నారు.



# జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని అభినందించిన ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు



అనంతపురం విద్య మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో 2026 జనవరి 9, 10 తేదీలలో విశాఖపట్నంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సమ్మిట్--26 సదస్సులో భాగంగా ఏపీ ఇన్నోవేటర్స్ సమ్మిట్--26లో జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, అనంతపురం సి ఈ ఏ విద్యార్థి కె. సాయి కుమార్ నాయక్ ప్రతిష్టాత్మకమైన స్టూడెంట్ ఇన్నోవేటర్ / క్యాంపస్ స్టార్టప్ అవార్డును గెలుచుకోవడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. జనవరి 10వ తేదీ న నిర్వహించిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో కె. సాయి కుమార్ నాయక్ కు ఈ అవార్డ్ రావడం ఇంజినీరింగ్ కళాశాలకు గర్వ కారణం అని ఈ అవార్డ్ అత్యవసర వైద్య సేవలను సాంకేతికతతో మరింత సమర్థవంతంగా అందించేందుకు రూపొందించిన అంబిగో అనే వినూత్న ఆలోచనకు గాను ఈ అవార్డు ఇచ్చారని, అంబులెన్స్ సేవలు, ఎమర్జెన్సీ రెస్పాన్స్, రియల్-టైమ్ కోఆర్డినేషన్ వంటి అంశాలను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో అందించేలా అంబిగో రూపు దిద్దుకుంతుందని తెలిపారు. డిజిటల్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సు రంగాల్లో ఆంధ్రప్రదేశ్ యువత సాధిస్తున్న పురోగతి దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య మాట్లాడుతూ.. విశాఖపట్నం లో రెండు రోజుల పాటు జరిగిన ఈ సమ్మిట్‌లో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ కంప్యూటింగ్, జెన్ ఏఐ, డిజిటల్ ట్విన్స్, స్టార్టప్ ఫండింగ్, ఇండస్ట్రీ 4.0 వంటి అంశాలపై దేశ, విదేశాలకు చెందిన ప్రముఖ నిపుణులు పాల్గొని కీలక ఉపన్యాసాలు ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా జేఎన్టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, అనంతపురం నుంచి జాతీయ స్థాయి డిజిటల్ టెక్నాలజీ వేదికపై ఈ అవార్డు సాధించడం కళాశాలకు గర్వకారణంగా అని, విద్యార్థులు వినూత్న ఆలోచనలతో సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపాల్సిన అవసరం ఉందని ఈ విజయం చాటి చెబుతోందని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య కె. మాధవి, ఆచార్య సి. శోభాబిందు, ఆచార్య అజిత పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పని చేయాలి

- నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తేనే పార్టీ పటిష్టంగా తయారవుతుంది
- టీడీపీలో కార్యకర్తే అధినేత
- గ్రామాల్లో ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యతనేది.
- రోళ్ల మండలం, గుడ్డుగుర్కి పంచాయతీ నాయకుల సమావేశంలో తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర, మేజర్ న్యూస్: నియోజకవర్గంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు కలసి సమయంతో పనిచేస్తే పార్టీ భవిష్యత్తులో మరింత పటిష్టంగా తయారవుతుందని తెదేపా జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నియోజకవర్గంలోని రోళ్ల మండలం, గుడ్డుగుర్కి గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గుడ్డుగుర్కి, గొట్టుగుర్కి, దాసప్పపాళ్యం, వానప్పపాళ్యం, జీ.ఎన్.పాళ్యం, క్యాతప్పపాళ్యం, గొట్టుగుర్కి గొల్లహట్టి, గుడ్డుగుర్కి గొల్లహట్టి గ్రామాల నాయకులతో ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ, ప్రజలకు నాయకులు, కార్యకర్తలు అందుబాటులో ఉంది ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఏదైనా మీ స్థాయిలో పరిష్కరించలేని సమస్య ఉంటే.. తక్షణమే నా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను నాయకులు, కార్యర్తలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు వివరించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే సచివాలయ సెక్రటరీలతో మాట్లాడి పరిష్కరించారు. రోళ్ల మండలం, గుడ్డుగుర్కి గ్రామ పరిధిలోని గ్రామాల సమస్యలన్నింటినీ తనపై వదిలేయాలని, ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తనదని ఎమ్మెల్యే భరోసా ఇవ్వడంతో నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డు చైర్మన్ గురుమూర్తిస్వామి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, మండల కన్వీనర్ జి.కె.ఈరన్న, సింగిల్ విండో ప్రెసిడెంట్ దాసిరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ మారుతీ, సింగిల్ విండో డైరెక్టర్ భరత్, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించండి

## డిఆర్ఓ మలోలా





అనంతపురం విద్య మేజర్ న్యూస్ జనవరి 21 నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ఇంటర్ పరీక్షలను విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి మలోల ఆదేశించారు.సోమవారం రెవెన్యూ భవన్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖ అధికారులతో డిఆర్ఓ సమన్వయ సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రక్రియ విజయంతో మొదటకు ఆయా శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్ల కొరకుముందస్తుచర్యలుతీసుకొని పూర్తి చేయాలన్నారు.జనవరి 21వ తేదీన ఎథిక్స్ మరియు హ్యూమన్ వాల్యూస్ 23న ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్షలు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటాయని తెలిపారు. 20 పరీక్ష కేంద్రాలలో ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు జనవరి 27 నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు 15 రోజులు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకుఆదివారాలలో కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడుతున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు. అలాగే 83 పరీక్ష కేంద్రాలలో జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుండి 10వ తేదీ వరకు పది రోజులు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు,మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు ఆదివారాలలో కూడా ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని జిల్లావ్యాప్తంగా 9900 మంది విద్యార్థులు ప్రాక్టికల్స్ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే 64 థియరీ పరీక్షలు కేంద్రాలలో 48 146 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ఈ తీరి పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని 64 పరీక్ష కేంద్రాలలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిందిగా డిఆర్ఓ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జనవరి 27 నుండి ఫిబ్రవరి 10 వరకు ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఆయా పరీక్ష కేంద్రాలలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ పర్యవేక్షణాధికారి వెంకటరమణ నాయక్, వృత్తి విద్యాశాఖ అధికారి గురువయ్య పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు నాగరత్నమ్మ , కృష్ణమూర్తి వెంకటస్వామి వైద్య ఆరోగ్య కార్మిక పోలీసు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ఆసుపత్రిలో
# కమ్ముకున్న చీకట్లు

**మళ్లీ అదే సీన్ రిపీట్ - భయం గుప్పెట్లో రోగులు, వైద్య విద్యార్థులు**
**పొంచి ఉన్న పెను ప్రమాదం**



**అనంతపురం, మేజర్ న్యూస్** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎటు చూసినా కారు చీకట్లు కమ్ముకున్నాయి. ప్రధానంగా పిజి వైద్య విద్యార్థుల హాస్టల్ వద్ద కనీసం ఒక్క లైటు కూడా వెలగకపోవడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితికి కారకులెవరని పెద్ద ఎత్తున ప్రశ్న ఇస్తున్నారు. ప్రభుత్వ సర్వజనం ఆసుపత్రిలోని పెద్దలు దౌర్భాగ్యమైన పరిపాలనకు ఇది నిదర్శనం అంటూ వారిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాల వద్ద కనీసం లైట్లు కూడా వెలగకపోవడంపై ఇక్కడి అధికారుల పర్యవేక్షణ పూర్తిగా గాలికి వదిలేసారంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు.

**మళ్లీ అదే సీన్ రిపీట్...**

ఆదివారం సాయంత్రం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చీకట్లు కమ్ముకున్నాయనే అంశానికి సంబంధించి నేటి దినపత్రిక సూర్య కథనాన్ని ప్రచురించింది. కానీ నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తున్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అధికార యంత్రాంగం దానిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ సోమవారం సాయంత్రం అదే సీన్ రిపీట్ అయింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అసాంఘిక కార్యకలాపాలు చోరీలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్న కనీస బాధ్యతలను పూర్తిగా మరిచిపోయిన ఇక్కడి అధికారులు తమ విధివిధానాలలో ఎలాంటి మార్పులు రావడం లేదు. ఆసుపత్రిలో ఏమి జరిగినా వారు పట్టించుకునే స్థాయిని పూర్తిగా విస్మరించారు. వారు కేవలం తమ అధికార దర్పంతో కొత్త కొత్త క్యాబిన్లను ఏర్పాటు చేసుకొని వాటిలో ఏసీలు బిగించుకొని సేదతీరతున్నారే తప్ప ఆసుపత్రిలో వైద్యులు ఇక్కడి సిబ్బంది ఇబ్బందులు పడుతున్న వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదు.

**సంఘటన జరిగితేనే మేల్కొంటారా..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గడిచిన కొద్ది కాలం నుంచి అనేక సంఘటనలు చోటు చేసుకుంటున్నా. ఇక్కడి అధికారుల లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. ఏదైనా భారీ వ్యవహారం జరిగితే తప్ప వీరు తమ మొద్దు నిద్రను వీడరేమో అనే అనుమానం కలుగుతుంది . రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లాలో ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి ఉంటే కనీసం పట్టించుకున్న పాపాన పోవడం లేదు. వారి తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్న ఏమాత్రం వారికి స్పందన లభించక తీవ్ర అవస్థలు ఇక్కడి వైద్య విద్యార్థులు పడుతున్నారు.

# అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

**పిజిఆర్ఎస్ కు 400 అర్జీలు..**

**జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్..వివిధ సమస్యలను పరిష్కరించాలని జిల్లా నలుమూలల నుండి వచ్చి వచ్చిన ప్రజల నుండి స్వీకరించే అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీ డ్రస్సల్ స్ సిస్టం పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి ఫిర్యాదులను ఇన్చార్జి కలెక్టర్ స్వీకరించారు. అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ మలోల, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్ తిప్పే నాయక్ రామ్మోహన్ పౌరసరఫరాల సంస్థ మేనేజర్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన అర్జీలపై వెంటనే స్పందించి వాటిని సకాలంలో పరిష్కరించాలన్నారు. సిఎంఓ, మంత్రులు,
ఎమ్మెల్సీ ,ఎంపీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు ద్వారా సిఫారసు చేసిన లేఖలను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ పెండింగ్ లేకుండా పంపిణీ చేయాలని అలాగే రీ సర్వే 22ఖ ఆన్లైన్ ప్రక్రియ, బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా అర్జీల పరిష్కారం తదితర అంశాలపై సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఇన్చార్జి కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 400 దాకా అర్జీలు వచ్చాయి.

# రాజ్ పథ్ నిబద్ధతకు గిన్నిస్ బుక్ రికార్డ్స్ నిదర్శనం..

**సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించిన**
**రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్**

అనంతపురం, మేజర్ న్యూస్ ప్రతినిధి బెంగళూరు-విజయవాడ హైవే నిర్మాణంలో ఒక భాగమైన సత్యసాయి జిల్లా పుట్టపర్తి గ్రామీణ మండలంలో 56 కి.మీ. మూడు వరుసల రహదారిని రికార్డు స్థాయిలో పూర్తిచేసి 4 గిన్నిస్ రికార్డులు సాధించిన ఎన్హెచ్ఏఐ, కాంట్రాక్ట్ సంస్థ రాజ్పథ్ ఇన్ఫ్రాకాన్అబశ్రీశ్రీ నిబద్ధతకు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం చేసుకోవడం అభినందనీయమని పుట్టపర్తి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. రాజ్పథ్ ఇన్ఫ్రాకాన్ సంస్థ చైర్మన్ జగదీష్ కదంకి గిన్నిస్ బుక్ ప్రతినిధులు, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో కలిసి అందజేసిన కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ బెంగళూరు విజయవాడ హైవే నిర్మాణం ద్వారా పుట్టపర్తి గ్రామీణ ప్రాంతాలు మరింత అభివృద్ధి దిశగా పయనిస్తాయన్నారు. ఈ రహదారి వెంబడి ఉన్న గ్రామాలు ఆర్థిక ప్రగతి వైపు పరుగులు తీస్తాయి అనడంలో సందేహం లేదన్నారు. గిన్నిస్ బుక్ రికార్డు సాధించినందుకు రాజ్ పథ్ ఇన్ఫ్రా కాన్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా పత్తి చంద్రశేఖర్ అభినందించారు.





# ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం





శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ధర్మవరం టౌన్, పోతుకుంట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.... జీవసేవనే శివసేవగా భావించి, సాటి మనిషి హృదయంలో సంతోషం నింపగలిగిన మానవుని జన్మ ధన్యమని స్వామి వివేకానంద బోధించారన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితోనే ఈరోజు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని ధర్మవరం ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, రక్త మార్పిడి సేవలు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు.

ఈ శిబిరంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, యువత, శక్తి మైత్రి మహిళా సంఘం సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొని మొత్తం 72 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన దాతలకు హరీష్ బాబు స్వయంగా సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తిప్పేంద్ర నాయక్, ఆర్ఎంఓ హరి శ్రీనివాసులు, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీస్ డాక్టర్ వైష్ణవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు ఏపీ ఎన్జీవో మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జిల్లా కుష్టు వ్యాధి మరియు ఎయిడ్స్ నియంత్రణ అధికారిణి డాక్టర్ అనుపమ జెమ్స్, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ వెంకటరత్నం, మురళి, క్లస్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ ఈ వి రమణ, రక్త నిల్వ కేంద్రం హరి, నారాయణమ్మ, ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిడిపిఓ అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలి

**- ఏఐటీయూసీ డిమాండ్**
**- కలెక్టరేట్లో డిఆర్ఓకి వినతి**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ అవినీతి అక్రమాలపై విచారణ నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేశారు సోమవారం కలెక్టరేట్లో డిఆర్ఓ కి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సిడిపిఓ వరలక్ష్మిపై తక్షణమే విచారణ నిర్వహించాలని వారు కోరారు. సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల్లో భారీగా అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని సూపర్వైజర్ నుంచి సిడిపిఓ వరకు సిడిపిఓ కార్యాలయంలో సిబ్బంది వరకు ఎక్కడ చూసినా అవినీతిమయమయిపోయాయని దీనిపైన జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి ఐసిడిఎస్ ప్రక్షాళన చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు చేసి గ్రామీణ స్థాయి పేద పిల్లలకు పౌష్టికాహారం ఏర్పాటు చేయాలని కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసి ఖర్చు చేస్తుందని దీన్ని అధికార యంత్రాలు ఇష్టం వచ్చినట్లు అక్రమ బిల్లులు, చేసుకుంటూ అవినీతి అక్రమాల్లో మునిగి తేలుతున్నారన్నారు. ఒకవైపు అంగన్వాడీ సిబ్బంది కార్యకర్తలు కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఇబ్బందులు గురి చేస్తున్నారని దీనిపైన సమగ్ర విచారణ చేసి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా డిప్యూటీ సెక్రటరీ ఈ ఎస్ వెంకటేష్, జై ప్రాంతీయ కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో సంక్రాంతి సంబరాలు






గోరంట్ల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాలసముద్రం కేంద్రీయ విద్యాలయంలో సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం అంతా సంస్కృతీ సంప్రదాయాలతో కళకళలాడింది. విద్యార్థులం దరూ నాటికలు, నృత్యాల రూపంలో ఎంతో అద్భుతంగా ప్రదర్శిం చారు. విద్యార్థుల ప్రదర్శ నలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకొని పండు గ వైభవాన్ని స్పష్టంగా ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి కృష్ణారావు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించారు. ఇది రైతుల పండుగగా, కృతజ్ఞత, ఐక్యత సంస్కృతి విలువలను తెలియజేసే ముఖ్యమైన పండుగగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు లక్ష్మీ దేవి పిటి కోచ్, షీమా సర్తాజ్ విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అనంత మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ బల్లా పల్లవికి ఘన సన్మానం



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :-అనంతపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన కళ్యాణదుర్గం నియోజకవర్గ ఆడబిడ్డ బల్లా పల్లవి ని సోమవారం కళ్యాణదుర్గం నియోజకవర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జి.కుబేర యాదవ్ రాష్ట్ర కురువ సంఘం డైరెక్టర్ రామాంజినేయులు, కళ్యాణదుర్గం తాలూకా కురుబ సంఘం అధ్యక్షులు కామాక్ పల్లి నాగ రాజు అనంతపురం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లా డుతూ వ్యవసాయ రంగా అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి మరింతగా కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. వీరికి మార్కెట్ యార్డ్ చైర్మన్ బాల్లా పల్లవి కృతజ్ఞతలు తెలియజేశారు.

### మంత్రి సత్యకుమార్

# నేడు ధర్మవరం పర్యటన

**- 3రోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్న వైనం**



శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మంగళవారం నుంచి మూడు రోజులపాటు ధర్మవరం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు ధర్మవరం పట్టణం, కళ్యాణజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీ లక్ష్మీ రథ మండపానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 12:30 నిమిషాలకు ముదిగుబ్బ మండలంలోని అడవి బ్రాహ్మణపల్లి తాండ గ్రామంలో శ్రీ. మారెమ్మ తల్లి జాతర పల్లకి సేవా కార్యక్రమంలో పాల్గొంటారనీ బిజెపి కార్యాలయం పేర్కొంది.మధ్యాహ్నం 03:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. బుధవారంఉదయం 05:30 నిమిషాల నుండి 09:00 గంటల వరకు ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో భోగి మంటలు, పాల పొంగులు, హరిదాసు గంగిరెద్దు, కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఉదయం 10:00 గంటలకు ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న సంప్రదాయ క్రీడా పోటీలు, ముగ్గుల పోటీలు, కీలు గుర్రాలు, గురవయ్యలు, వూరుములు, చిల్ల కట్టె, కాక్ ఫైట్స్, రాతిదూలం లాగుట, ఇసుక సంచుల ను ఎత్తే పలు ఆటలను వీక్షిస్తారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుండి సాయంత్రం 08:00 గంటల వరకు ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాలు పతంగుల పండుగ, కోలాటం, చెక్క భజన, బొంగరాలు, గోలీలాట, కర్రా బిల్లా, స్టేజ్ షోలు, నాట్య ప్రదర్శనలు, కార్యక్రమాలను వీక్షిస్తారనీ బిజెపి కార్యాలయ సిబ్బంది పేర్కొన్నారు.

## బూదిలి కార్మికులకు ఘన సన్మానం



గోరంట్ల, మేజర్ న్యూస్ : బూదిలి పారిశుద్య కార్మికులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈడిగ రవి గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలు మేరకు ఉత్తమ ప్రతిభ కనబరిచి పెనుగొండ నియోజకవర్గం మూడవ స్థానంలో నిలిచి రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ చేతుల మీదుగా ప్రతిభ అవార్డు పొంది సన్మానం గ్రహితలకు ఘనంగా సన్మానించి కార్మికులకు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలు అందించి దుశాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి కార్మికులను అభినందించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో కమలా బాయ్, టిడిపి సీనియర్ నాయకులు గంధం శ్రీరామ్, టిబి నటరాజప్ప, వెట్టి రామచంద్ర, డీలర్ ఈశ్వర, బూత్ కన్వీనర్ జమీర్ అస్లాం, గంధం చంద్ర, ఈడికి బాలయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ బూదిలి లక్ష్మీపతి, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోయ వెంకటేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## పాలసముద్రం సహకార బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ



గోరంట్ల, మేజర్ న్యూస్ : పాలసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు. పరపతి సంఘం అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర, మండల కన్వీనర్ గుత్త బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో గోరంట్ల తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నందు నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టకాళల డైరెక్టర్ సోమశేఖర్, కార్యదర్శి నరేష్ సర్పంచ్ సరోజ నాగే నాయక్, ఉపాధక్షులు సుధాకర్ రెడ్డి, ఉత్తమరెడ్డి, నీడిమామిడి, మనోహర్, హరీష్ రెడ్డి, వేణుగోపాల్, మనోహర్, మహమ్మద్, రామాంజిరెడ్డి, గంగిరెడ్డి ఎమ్ సాలెప్ప, పర్సన్ పి సరస్వతమ్మ, అజుముతుల్లా, గిరి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు నాయకుడు అప్పలరాజును తక్షణమే విడుదల చేయాలి.. సిపిఎం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** అనకాపల్లి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలనాయుడు ను పీడీ యాక్ట్ పై అరెస్టు చేయడం అక్రమమని, తక్షణమే విడుదల చేయాలని సిపిఎం సిఐటియు నాయకులు నిరసన వ్యక్తం చేశారు, దళితులు, మత్స్యకార రైతులకు చెందిన సాగు భూములను పారిశ్రామికరణ పేరిట బడా నాయకులు కూటమి ప్రభుత్వం అప్పగించడానికి వ్యతిరేకిస్తూ అప్పలరాజు ఆందోళనలు చేపడుతూ బాధిత రైతులకు న్యాయం చేయాలని పోరాటాలు చేయడం సహించలేని కూటమి ప్రభుత్వం అప్పల రాజు పై పీడీ యాక్ట్ నమోదు చేయడం దారుణమన్నారు. 20 రోజుల క్రితం పోలీసులు అరెస్టు చేసిన నేటికి ఎవరినీ కలవనీయకపోవడం దుర్మార్గమన్నారు. కార్మికులు కర్షకులు హక్కులపై పోరాటాలు చేసే వారిపై తప్పుడు కేసులు పెట్టి నిర్బంధించడం తగదన్నారు. కార్మికుల హక్కులు కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలు పార్లమెంటులో ప్రవేశపెట్టిన అవి అమలు కాకనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దారుణమని తెలిపారు. అనకాపల్లి రైతు సంఘం నాయకులు పైన నమోదు చేసిన పీడీ యాక్ట్ ని ఎత్తివేసి తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని ప్రజా సంఘాలు కలుపుకొని రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి ఆటో పెద్దన్న, సిఐటియు కార్యదర్శి బాబ్జాన్, టైలర్ ముత్తు, శ్రీహరి, కోలా షఫీ, ముత్తు సాయి బాల పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** భారతీయ తత్వవేత్త, ఆధ్యాత్మిక గురువు స్వామివివేకానంద జయంతిని సోమవారం ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1893 వ సంవత్స రంలో చికాగోలో స్వామి వివేకానంద ప్రసంగంతో ప్రపంచవ్యాప్తంగా భారతదేశానికి గుర్తింపు తీసుకొచ్చారని తెలిపారు. హిందూమత ఔన్నత్యాన్ని చాటినట్లు పేర్కొన్నారు. భారతదేశ కీర్తి, ప్రతిష్టను హిందుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు అంటూ కొనియాడారు. నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసన్న లక్ష్మి, డివిజన్ కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, ఓడిసి, యన్పి కుంట ,తలుపుల, అమడగూరు మండలాల కార్యదర్శిలు అధ్యక్షులు శ్రీని వాసులు, చిన్న రెడ్డప్ప, వీరారెడ్డి, భాస్కర్, శ్రీనాథ్, అరుణమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఏ క్యాలెండర్,డైరీ డీఈఓ చేతుల మీదుగా ఆవిష్కరణ

**తనకల్లు, మేజర్ న్యూస్ :** తనకల్లు మండల కేంద్రానికి చెందిన నోబెల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరానికి సంబంధించి క్యాలెండర్, డైరీలను శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్ప ఘనంగా ఆవిష్కరించారు. సోమవారం ఎన్టీఏ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ అధ్యక్షతన ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఏ జిల్లా అధ్యక్షుడు శివశంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక బాధ్యత నిర్వహిస్తున్నారని, వారి సంక్షేమానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టి ఉపాధ్యాయ న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. పీఆర్సీని ప్రకటించి 30 శాతం మధ్యంతర భృతిని మంజూరు చేయాలని, ఉపాధ్యాయులకు 62 సంవత్సరాల వయోపరిమితిని 12 నెలలో పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బయోమెట్రిక్ ఫేషియల్ యాప్ నమోదు చేయని కారణంగా ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేయడం సమంజసం కాదని, ఈ విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఖాదర్ వలీ భాష, ఎన్టీఏ జిల్లా జనరల్ సెక్రెటరీ ఇర్షాద్ వలి, సహాయ కార్యదర్శి రామచంద్ర, వెంకటరమణతో పాటు పలువురు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల పక్షాన నిలబడటం నేరమా?

### అప్పలరాజు పై పెట్టిన పీడీ యాక్టు ఎత్తివేయాలి... సిఐటియు



**కదిరి, మేజర్ న్యూస్ :** అనకాపల్లి జిల్లా రైతుసంఘం నాయకుడు అప్పలరాజు పై పెట్టిన పిడి యాక్ట్ రద్దుచేసి, జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం కదిరి టవర్ క్లాక్ వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాస్వామిక హక్కుల గురించి గొప్పగా మాట్లాడిన తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రజాఉద్యమాలపై నిర్బంధం కొనసాగిస్తోందన్నారు. అనకాపల్లి జిల్లాలో బల్క్ డ్రగ్ కంపెనీ కోసం రైతుల నుండి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూ సేకరణకు వ్యతిరేకంగా రైతుల పక్షాన పోరాడిన రైతు సంఘం నాయకుడు అప్పలరాజు పై పీడీ యాక్ట్ కేసు పెట్టి జైల్లో నిర్బంధించడం దుర్మార్గమన్నారు. తక్షణమే పీడీ యాక్ట్ రద్దు చేసి అప్పలరాజును విడుదల చేయాలని, బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్ నరసింహులు, నాయకులు సాంబశివ, బాబ్ జాన్, రామ్మోహన్, జగన్, తిరుపాల్, జనార్ధన, రఫీ, గౌర మ్మ,తులసి, నారాయణ, ఫాజిల్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మెగా అభిమానులకు అన్నదాన కార్యక్రమం

**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** అఖిలభారత చిరంజీవి యువత వ్యవస్థాపకులు చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సీఈవో రవణం స్వామి నాయుడు, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు జనసేన పార్టీ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవని రవికుమార్ , సూచనల మేరకు తమ అభిమాన హీరో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ చిత్రం విడుదల సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి ( చక్రి) ఆధ్వర్యంలో పట్టణంలో విష్ణు థియేటర్ ఆవరణములో అభిమానులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు శ్రీరాములు నాగరాజు, వెంకటేష్ ,సుధాకర్ రాజు, రాజు భాయ్ ,మహేష్ రఘు, భరత్ జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** స్వామి వివేకానంద జయంతి వేడుకలను భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు శివతేజేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి బిజెపి నాయకులు, యువ మోర్చా నాయకులు కార్యకర్తలు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించారు. నేటి యువతకు స్వామి వివేకానంద బోధనలు, దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని బిజెపి నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు ,జిల్లా జనరల్ సెక్రెటరీ అశోక్ రెడ్డి ,భారతీయ యువమోర్చ రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్ ,సీనియర్ నాయకులు లక్ష్మీదేవి , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు శివ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

### సర్వికల్ ఆరోగ్యంపై అవగాహన అవసరం
### సకాలంలో పరీక్షలతో ప్రాణాపాయం నివారించవచ్చు

**అనంతపురం, మేజర్ న్యూస్ జనవరి 12:** ఇటీవలకాలంలో మరణిస్తున్న మహిళలు ఏదో రకమైన క్యాన్సర్లకు గురవుతున్నారు. మారుతున్న జీవనశైలి, వాతావరణంలో వస్తున్న మార్పులు, రసాయణాల వినియోగం ఇందుకు కారణమవుతున్నాయి. మహిళకు క్యాన్సర్ అనగానే కేవలం రొమ్ము క్యాన్సర్ లేదా ఇతర క్యాన్సర్ల వస్తాయనే అపోహాలు చాలా మందిలో ఉన్నాయి. ప్రతి మహిళ జీవితంలో ఆరోగ్యం అత్యంత ముఖ్యమైనది. అయితే మహిళల్లో ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడే సమస్యలలో సర్వికల్ ఆరోగ్యం (గర్భాశయ ముఖద్వార ఆరోగ్యం) ఒకటి. ప్రతి సంవత్సరం జనవరి నెలను సర్వికల్ హెల్త్ అవగాహన మాసంగా పాటిస్తున్నారు. దీనివల్ల మహిళల్లో సర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన పెంచి, సకాలంలో పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడం లక్ష్యం.

మొత్తం దేశంలో సర్వికల్ క్యాన్సర్ కేసుల సంఖ్య ఎక్కువగా 50--59 సంవత్సరాల వయసు మహిళలలో కనిపిస్తుంది. కొన్ని అధ్యయనాలు చూపిస్తాయంటే, 40--50 సంవత్సరాల వయస్సులో కూడా కేసులు ఎక్కువగా వస్తున్నాయి. 30 ఏళ్లకు పైగా మహిళలు హెచ్ పి వి వైరస్ కారణంగా ప్రమాదం ఎదుర్కొంటారు. ఎక్కువగా కేసులు 40--59 మధ్య వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. 30 సంవత్సరాలకు పైబడిన మహిళలు పరీక్షలు చెయ్యించుకోవాలి.

**సర్విక్స్ అంటే ఏమిటి?**

గర్భాశయానికి కింది భాగాన్ని సర్విక్స్ అంటారు. ఇది గర్భాశయాన్ని యోనితో కలిపే మార్గం. ఈ ప్రాంతంలో ఏర్పడే మార్పులు కొన్నిసార్లు క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంటుంది.

**సర్వికల్ క్యాన్సర్ ఎలా వస్తుంది?**

సర్వికల్ క్యాన్సర్‌కు ప్రధాన కారణం హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) అనే వైరస్. ఇది సాధారణంగా లైంగిక సంబంధాల ద్వారా వ్యాపిస్తుంది. చాలా సందర్భాల్లో ఈ వైరస్ శరీరం తానే ఎదుర్కొంటుంది. కానీ కొందరిలో ఇది దీర్ఘకాలం ఉండి క్యాన్సర్‌కు దారితీస్తుంది.



డాక్టర్. ఎన్. గీతారాణి
కన్సల్టెంట్ అబ్ స్టెట్రీషియన్ గైనకాలజిస్ట్,
కిమ్స్ సవీర, అనంతపురం

**లక్షణాలు ఏమిటి?**

ప్రారంభ దశలో సర్వికల్ క్యాన్సర్‌కు ఎటువంటి లక్షణాలు ఉండవు. అందుకే ఇది ప్రమాదకరం. అయితే సమస్య పెరిగినప్పుడు ఈ లక్షణాలు కనిపించవచ్చు, నెలసరి కాకుండా రక్తస్రావం, లైంగిక సంబంధం తరువాత రక్తస్రావం, దుర్వాసనతో కూడిన యోని స్రావం, నడుము లేదా కడుపు నొప్పి, ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

**సర్వికల్ క్యాన్సర్‌ను ముందే గుర్తించవచ్చా?**

అవును. ఇది పూర్తిగా నివారించగలిగే క్యాన్సర్. సమయానికి పరీక్షలు చేయించుకుంటే క్యాన్సర్ రావడానికి ముందే గుర్తించి చికిత్స చేయవచ్చు.

**ముఖ్యమైన పరీక్షలు**

పాప్ స్మియర్, హెచ్ పి వి పరీక్ష, 21 సంవత్సరాల పైబడిన మహిళలు ప్రతి 3--5 సంవత్సరాలకు ఒకసారి ఈ పరీక్షలు చేయించుకోవడం మంచిది.

**హెచ్ పి వి టీకా ఎంత ముఖ్యము?**

హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా సర్వికల్ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. ఈ టీకాను సాధారణంగా 9--14 ఏళ్ల బాలికలకు, అవసరమైతే 26--45 ఏళ్ల మహిళలకు కూడా ఇవ్వవచ్చు (వైద్యుల సూచనతో)

**మహిళలు పాటించాల్సిన జాగ్రత్తలు**

క్రమం తప్పకుండా స్త్రీల వైద్యులను కలవాలి, వ్యక్తిగత పరిశుభ్రత, సురక్షిత లైంగిక అలవాట్లు, పొగతాగడం మానుకోవడం ఆరోగ్యకరమైన జీవనశైలి అలావాటు చేసుకోవాలి.

**అవగాహనే రక్షణ**

సర్వికల్ క్యాన్సర్‌పై అవగాహన లేకపోవడమే ఎక్కువ ప్రాణనష్టాలకు కారణం. సిగ్గు, భయం, నిర్లక్ష్యం కారణంగా పరీక్షలు చేయించుకోకపోవడం ప్రమాదకరం. మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి. ఒక చిన్న పరీక్ష మీ జీవితాన్ని కాపాడగలదు.

## కార్పొరేట్ విద్యాసంస్థల ముందస్తు అక్రమ అడ్మిషన్లపై చర్యలు తీసుకోవాలి



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ పట్టణంలోనే ఎంఈఓ కార్యాలయం దగ్గర పిడిఎస్ యు విద్యార్థి నాయకులు సోమవారం ధర్నా నిర్వహించి ఎంఈఓ 2 సుబ్బరాయుడుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ.. గుంతకల్ పట్టణంలో సెలవుల దినాల్లో కూడా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యులు విచ్చలవిడిగా గడప గడప కి తిరుగుతూ మా పాఠశాలలో మంచి విద్య బోధన దొరుకుతుంది అంటూ కరపత్రాలు పట్టుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటి దగ్గరికి వెళ్లి మాయ మాటలు చెప్పి ధనర్జన నే ధ్యేయంగా విద్య హక్కు చట్టాలను తుంగలోకి తొక్కుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను ఏమాత్రం కూడా పట్టించుకోకుండా తిరుగుతూ అడ్మిషన్లు సేకరిస్తాన్నారని తెలిపారు. ఇంత విచ్చలవిడిగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్ల పై విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పిడిఎస్ యు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బి.రాజేష్ బి.సాయి, బి.పవన్, ఏ.జగన్నాథ్, నియోజకవర్గ నాయకులు హర్ష వైభవ్, మల్లి, హర్ష యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో పెళ్లి కానుకల పంపిణీ



అనంతపురం, మేజర్ న్యూస్: రుద్రంపేట పంచాయతీ చంద్రబాబు నగర్ నందు ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు పెళ్లి కానుకలు అనగా గోద్రెజ్ బీరువా, గోద్రెజ్ మంచం, ఫ్యాన్, వైయస్సార్సీపి స్థానిక ఎంపీటీసీ మహబూబ్ బీ, చేతులు మీదుగా నూతన వధూవరులు షేక్ తస్లీమ్, షేక్ దాదా కలందర్ కు అందజేశారు. రుద్రంపేట పంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా పేద ప్రజలకు అండగా నిలిచేందుకు ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ ధనవంతు కార్యకలాపాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తోందని వారు వెల్లడించారు. రుద్రంపేటలో సేవా కార్యక్రమాలకు ఏమాత్రం కొదువ లేకుండా అన్ని వర్గాల వారిని ఆదుకుంటున్నామని తెలిపారు. ఈ మంచి కార్యక్రమంలో రుద్రంపేట పంచాయతీ మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ భాగం జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి, ఎం ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 12: ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు పట్టణంలోని టివెన్నియుని చెట్టుదుకు మహలింగప్ప ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టివెన్నియుని చెట్టుదుకు మహలింగప్ప మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తినిస్తాయి. ఆయన ప్రసంగాలు యువకుల్లో చైతన్యం నింపుతాయి. అందుకే ఆయన జయంతి రోజైన జనవరి 12న జాతీయ యువజన దినోత్సవం లేదా నేషనల్ యూత్ డే నిర్వహించాలని 1984లో భారత ప్రభుత్వం నిర్ణయించింది. 1985 నుంచి ఏటా వివేకానందుడి ఆదర్శాలు కొనసాగేలా యువజన దినోత్సవం జరుపుకుంటున్నాం. జనవరి 12వ రోజును యువ దివస్ అని కూడా పిలుస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ మూర్తి, ఓబులేశు, మంజునాథ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించడం నా బాధ్యత..!

### వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించిన ఎంవిఐ రాజబాబు



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించడం నా బాధ్యత అని, వాహనదారులతో గుంతకల్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నీలం వెంకట రాజబాబు ప్రతిజ్ఞ చెయించారు. సోమవారం గుంతకల్లు ఆర్టీవో కార్యాలయానికి డ్రైవింగ్ లైసెన్స్ కోసం వచ్చిన వారందరితో డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్ వద్ద సమావేశం నిర్వహించారు.అబశ్రీ ఈ సందర్భంగా జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల కరపత్రాలు పంపిణీ చేసి ట్రాఫిక్ నిబంధనలు గురించి వివరించారు. వాహనాలు నడిపే వారందరూ మరియు వెనకాల కూర్చున్న వారు కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం చాలా ప్రమాదం. పొరపాటున జరిగే ప్రమాదంలో ఎక్కువగా తలకు గాయమై చనిపోయిన వారే అని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరం. యువత ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ వాహనాన్ని అదుపు చెయ్యలేరు. ఎక్కువ శాతం యువతే ప్రమాదంలో మరణించిన సంఘటనలు ఉన్నాయి. మద్య వయసు వారు లిమిటెడ్ స్పీడ్ తో ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రయాణం చేస్తున్నారు. గంజాయి, మద్యం సేవించి వాహనాలు డ్రైవింగ్ చేయడం వల్ల, మరియు ర్యాష్ డ్రైవింగ్ చెసేవారు వాహనాలు అదుపు చెయచయలేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. లైట్ మోటార్ వెహికల్ నడిపే వారందరూ తప్పకుండా సీటు బెల్టు వివరించాలన్నారు. సీటు బెల్టు ధరించకుంటే ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మోటార్ డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు, లైసెన్స్ కోసం వచ్చిన వాహనదారులు ఆర్టీవో కార్యాలయము సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 16 నాటికి గౌతు లచ్చన్న విగ్రహ ఆవిష్కరణ చేస్తారు..

### ఈడిగ గౌడ సంఘం నాయకులకు ఎమ్మెల్యే దగ్గుపాటి హామీ..



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి: అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ని గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈడిగ కులస్థులు వారి క్యాంపు కార్యాలయంలో కలిసి గత వారంలో జరిగిన మన ఆరాధ్య నాయకులు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహం పిల్లర్ ధ్వంసం, త్వరలో విగ్రహం ఏర్పాటు గురించి మాట్లాడారు. అక్కడ జరిగిన విషయం నాకు తెలియదు కాని అది జరగడం దురదృష్టకరమన్నారు. వారి విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేసే విషయం తొందరలోనే మీకు తెలియచేసి, వారి జయంతి నాటికి లచ్చన్న విగ్రహాన్ని అందరి సమక్షంలో నిర్మాణం జరుపుకుందామని మంచి సర్కిల్ లో నిర్మాణం జరుపుకొని సర్దార్ గౌత్ లచ్చన్న సర్కిల్ అని నామకరణం చేసి జయంతి నాటికి ఆగస్టు 16 రోజున విగ్రహం ఆవిష్కరణం జరపాలని అనంతపురం శాసన సభ్యులు దగ్గుబాటి ప్రసాద్ హామీ ఇవ్వడంతో వారికి కుల సభ్యులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పెద్దలు పాలచెర్ల ఆదినారాయణ, రేణుకాయల్లమ్మ ఈడిగ భవన్ అధ్యక్షులు జె.నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు నాయనపల్లి రాజు, కమిటీ సభ్యులు, శ్రీశైలం ఆర్య గౌడ ఈడిగ సత్రం హడక్ కమిటీ కో కన్వీనర్ ఈడిగ లక్ష్మీ నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు సొల్యం శ్రీనివాసులు, చంద్రబాబు నగర్ నాగభూషణం, అనంతపురం పట్టణ కల్లు సొసైటీ అధ్యక్షులు రఘురామయ్య, మాజీ అధ్యక్షులు మల్లికార్జున, సొసైటీ సభ్యులు, జిల్లా గౌడ్ సంఘం సోషల్ మీడియా నాయకులు శివానంద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజనోత్సవం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో కళాశాల వైస్ చైర్మన్ సి చక్రధర రెడ్డి ఆదేశాలమేరకు జాతీయ యువజన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ హాజరై మాట్లాడుతూ దేశ నిర్మాణం, అభివృద్ధి , దేశం పురోగతి యువత సహకారంపై ఆధారపడి ఉంటుందని, దేశాభివృద్ధిలో యువశక్తి చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. యువజన సమూహం శక్తి , సామర్థ్యాన్ని ప్రపంచానికి మొదటిసారిగా తెలియజేసినది స్వామి వివేకానందని యువతతోనే దేశాభివృద్ధి సాధ్యమని భావించిన వివేకానంద తన ఆలోచనలు, ఆలోచనలతో యువతను ఏకం చేయాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు మాట్లాడుతూ స్వామి వివేకానంద సిద్ధాంతాలు, ఆయన జీవన విధానం, ఆదర్శాలు మనందరికీ స్ఫూర్తిదాయకమని నేటికీ ఎంతో మంది వివేకానందుడి మాటల స్ఫూర్తి నీడలో నడుస్తున్నారన్నారు. ఆ విధంగా స్వామి వివేకానంద ఆశయాలను దేశంలోని యువతకు తెలియజేసి వారిని సన్మార్గంలో నడిపించాలనే లక్ష్యంతో ఈ మహనీయుని జయంతి రోజున జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు.అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు,ఏఓ శ్రీనాథ్,ఎన్ ఎస్ ఎస్ పిఒలు జి.ఆనంద్ బాబు టి.సుదర్శన్ రెడ్డి, ఐ ఐ సి కన్వీనర్ యస్.రిజ్వానా బేగం అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ చొరవతో త్రాగునీటి సమస్య పరిష్కారం



అమరాపురం మేజర్ న్యూస్ జనవరి 12: మండల పరిధిలోని ఆలదపల్లి పల్లి గ్రామ పంచాయతీ నందు మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్. ఎస్. రాజు, మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నూతనంగా త్రాగునీటి బోరును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీ లకు ఆలద పల్లి గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కె నరసింహామూర్తి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు మరియు స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ పాండురంగప్ప, మాజీ సర్పంచ్ చంద్రప్ప, జడ్పీటీసీ స్వారక్క నరసింహామూర్తి, క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, కన్వీనర్ యాంజెరప్ప, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా.. వారధి సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రక్తదాన శిబిరం ఏర్పాటు



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హిందూపురం ప్రభుత్వ వైద్యశాల వారధి సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో యువతతో పాటు అనేక మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా విలువలను చాటుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్అధ్యక్షులు నిమ్మకాయల రాము మాట్లాడుతూ, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకమని, రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదాతలకు చైర్మన్ డి ఇ రమేష్ కుమార్ జనసేన ఇంచార్జ్ ఉమేష్ రాష్ట్ర రోడ్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, శేఖర్ ప్రభుత్వ ఆసుపత్రికి సూపరిడెంట్ అన్నపూర్ణ ,డైరెక్టర్ రమణ కూటమి నాయకులు రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, కుటుంబ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై బెదిరింపులకు పాల్పడుతున్న గవి సిద్దేశ్వర స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్ : రాయదుర్గం మండల పరిధిలోని రాయంపల్లి గ్రామ సమీపంలో ఉన్నటువంటి గవి సిద్దేశ్వర స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ నుండి వెలువడే కాలుష్యం మా పంటలపై పడి మా పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, దీనివల్ల మేము పూర్తిగా నష్టపోతున్నామని, మాకు న్యాయం చేయమని అడిగేందుకు వెళ్లిన రైతంగంపై బెదిరింపులకు పాల్పడిన గసిద్దేశ్వర స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి మల్లికార్జున డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ నాయకులతో కలిసి కాలుష్యం వల్ల పంటలు నష్టపోతున్న రైతులకు ఫ్యాక్టరీ యాజమాన్యం న్యాయం చేయాలని, ప్రతి ఎకరాకు పంట నష్టపరిహారం కింద 50 వేల రూపాయలను ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందర గంట పాటు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దార్ శ్యామ్ గారికి అందజేశారు. ఈ సందర్భంగా బి మల్లికార్జున మాట్లాడుతూ, గౌసిద్దేశ్వర స్వామి ఐరన్ ఫ్యాక్టరీ నుండి వెలుగడుతున్నటువంటి ఆ ఫ్యాక్టరీ చుట్టూ ఉన్నటువంటి ఉడేగోళం అయతపల్లి బీసీ కాలనీలలో ని రైతుల పండితునటువంటి పంటలు కాలుష్యం వల్ల పంట దిగుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మొక్కజొన్న తమలపాకు మరియు దానిమ్మ బొప్పాయి పంటలు లాంటివి అమ్మకం సమయం వచ్చేసరికి కుళ్ళిపోతున్నటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. దీనితోపాటు ఈ కాలుష్యం చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలలోని త్రాగునీటిలో కలిసి ఆ త్రాగునీటిని త్రాగి ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని తెలిపారు. అలాగే తమ పంటలకు జరుగుతున్న నష్టం పై అడిగేందుకు రైతన్నలు వెళితే అక్కడున్నటువంటి మేనేజర్ గౌస్ అనే వ్యక్తి



రైతులను బెదిరిస్తూ మీకు ఒక్క రూపాయి కూడా చెల్లించే ప్రసక్తే లేదని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటూ రైతులపై దౌర్జన్యానికి పాల్పడటాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. తక్షణమే ఆ మేనేజర్ గౌస్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల ఇంత పెద్ద ఎత్తున రైతులు పంటలను నష్టపోతున్న రెవెన్యూ అధికారులు, కాలుష్య నియంత్రణ అధికారులు మాత్రం కనీసం ఆ గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయమని అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వలనే ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులపై ఈ విధంగా దౌర్జన్యానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రెవెన్యూ మరియు కాలుష్య నియంత్రణ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు ఆ గ్రామాలను సందర్శించి ఆ గ్రామాలలోని రైతులు నష్టపోతున్నటువంటి పంటను పరిశీలించి వారికి తగిన న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆ రైతులకు న్యాయం జరిగే వరకూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలలోని రైతులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఫ్యాక్టరీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ఇచ్ఛిక సెలవుల జాబితాలో హిందూ పండుగలను చేర్చాలి..





## లేపాక్షిలో హిందూ ఉపాధ్యాయ సమితి 6వ జాతీయ సమావేశం..

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షి లోని ఆర్.జే. హెచ్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం ఉదయం హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో 6వ జాతీయ సమావేశము అత్యంత ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, హిందుత్వ వాదులు హాజరయ్యారు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయం, సమితి వ్యవస్థాపకులు ఆచార్య మహేష్ దేగల మాట్లాడుతూ, హిందూ ఉపాధ్యాయుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం ఈ సమితి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఉపాధ్యాయులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా, సమితి దృష్టికి తీసుకువస్తే వెంటనే స్పందించి పరిష్కరిస్తామని, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. విద్యార్థులకు ధర్మబోధ అవసరం ముఖ్య వక్త గాడి చేతన్ మాట్లాడుతూ హిందుత్వం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ, భావి భారత పౌరులైన విద్యార్థులకు పాఠశాల దశ నుంచే ధర్మం పట్ల అవగాహన కల్పించాలని కోరారు. ముఖ్యంగా భగవద్గీతలోని శ్లోకాలను విద్యార్థులకు నేర్పించాలి,హిందూ ధర్మం, సంస్కృతిపై పిల్లలకు అవగాహన పెంచాలి,నైతిక విలువలతో కూడిన విద్యను అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న హిందూ ఈశ్వరప్ప మాట్లాడుతూ, ప్రస్తుత సామాజిక పరిస్థితుల్లో హిందూ విద్యార్థినులను ప్రేమ పేరుతో మోసం చేస్తున్నారని కావున విద్యార్థినులకు 'లవ్ జిహాద్ణ వంటి అంశాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర బిజెపి మహిళా మార్చు ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గౌడ్, మండల బిజెపి అధ్యక్షుడు నరసింహమూర్తి మాట్లాడుతూ స్కూల్ స్థాయి నుంచే పిల్లల్లో హిందుత్వం పై చైతన్యం తీసుకురావాలని వారు కోరారు.ఈ సమావేశంలో అతి ముఖ్యమైన మూడు తీర్మానాలు చేయడమైనది, ఇచ్చిక సెలవుల జాబితా లో కనీసం 10 హిందూ పండుగలను చేర్చాలి మరియు పాఠశాల మొత్తానికి ఇచ్చిక సెలవు ఇచ్చుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలి,వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి 40 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి, కార్తీక మార్గ శిర మాసాలలో పూజలు చేసుకొనుటకు హిందూ ఉద్యోగులకు కూడా ఒక గంట అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హిందూపురం మాజీ మున్సిపల్ చైర్మన్ బీ ఎస్ విద్యాసాగర్ , హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి కురువ చంద్రశేఖర్, జాతీయ ఆర్థిక కార్యదర్శి సమ్మెట శశిధర్, జాతీయ సమన్వయ కమిటీ చైర్మన్ జయచంద్ర, జాతీయ మాతృ శక్తి అధ్యక్షురాలు గీత హిందూ, గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి రమాదేవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజయ్ శర్మ, రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్, జాతీయ, రాష్ట్ర, జిల్లాల నాయకులు, సమితి ప్రతినిధులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు,హిందూ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించండి..

### ఓటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సునీల్

**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం లారీ ఓనర్స్ అసోసియేషన్ పాతూరు కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సునీల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లారీ యజమానుల సంఘం అధ్యక్షులు కార్యదర్శులు, లారీ, ఐచర్ డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సునీల్ రోడ్డు భద్రత చర్యల గురించి వివరించారు. డ్రైవర్లు



తప్పకుండా ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ఓబులయ్య, రంగయ్య, ఆదిశేషారెడ్డి, రంగనాయకులు కృష్ణ రాము రఫీ శ్రీనివాసులు చంద్ర రెడ్డి నాగరాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## 7వ రోజు హెూరా హెూరీగా జరిగిన జెసి క్రికెట్ టోర్నీ- 4

**తాడిపత్రి,మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జేసీ క్రికెట్ సీజన్ 4 జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఈ టోర్నమెంట్ 7వ రోజు సోమవారం హెూరాహెూరీగా జరిగింది. మొదటి మ్యాచ్ జూటూరు వర్సెస్ పెద్దవడుగూరు జట్ల మధ్య జరిగింది.మ్యాచ్లో టాస్ గెలిచిన జూటూరు జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 8 ఓవర్లలో 64 పరుగులు సాధించింది. 65 పరుగుల విజయ లక్ష్యంతో బర్లోకి దిగిన సాయి లేవని పెద్దవడుగురు జట్టు 7.1 ఓవర్లలో విజయాన్ని సాధించింది.జట్టులోని వంశీ రెడ్డి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలవడం జరిగింది. మూడవ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ నెక్స్ట్ జెన్ క్రికెట్ అకాడమీ వర్సెస్ ఆల్ దూహిల్ టాస్ గెలిచిన నెక్స్ట్ జెన్ క్రికెట్ అకాడమీ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 8 ఓవర్లలో 113 పరుగుల సాధించింది. జట్టులోని అష్రఫ్ 38 పరుగులు సాధించాడు. 114 పరుగుల భారీ విజయ లక్ష్యంతో బర్లోకి దిగిన ఆల్ దూహిల్ జట్టు నిర్ణయిత 8 ఓవర్లలో 80 పరుగులు మాత్రమే సాధించింది.33 పరుగులు తేడాతో ఓటమి పాలైంది.జట్టులోని అష్రఫ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలవడం జరిగింది. నాలుగో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ సాయి లెవెన్స్ పెద్దవడుగూరు వర్సెస్ పెద్దపపూర్ జట్ల మధ్య జరిగింది.మ్యాచ్లో టాస్ గెలిచిన పెద్ద పప్పురు జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది.మొదట బ్యాటింగ్ చేసిన సాయి లెవెన్ పెద్దవడుగూరు జట్టు నిర్ణయిత 8 ఓవర్లలో 73 పరుగులు సాధించింది. 74 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన పెద్ద పప్పూరు జట్టు జట్టు జట్టు 61 పరుగులు మాత్రమే సాధించి 12 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.జట్టులోని వంశీ రెడ్డి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలవడం జరిగింది. తాడిపత్రి పట్టణ ప్రజలు, విద్యార్థులు,టీడీపీ కౌన్సిలర్లు ఈ టోర్నీని వీక్షించారు.

## ఘనంగా స్వామి వివేకానంద

# జయంతి వేడుకలు

### - ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ తాడిపత్రి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జయంతి పురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వామి వివేకానంద జయంతి మరియు భారత యువజన దినోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తి యువతలో ధైర్యం, ఆత్మవిశ్వాసం నింపడం, దేశభక్తిని రగిలించడం, సామాజిక సేవకు ప్రేరేపించడం, జాతీయతా భావాన్ని పెంపొందించడం వంటి వాటిపై కేంద్రీకృతమై ఉంటుంది. ఆయన ఆలోచనలు, సూక్తులు యువతను సన్మార్గంలో నడిపిస్తూ, లోపలి నుంచి బలం పొంది, భారతదేశ సంప్రదాయాలను ప్రపంచానికి చాటాలని ప్రోత్సహిస్తాయి. స్వామి వివేకానంద స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం యొక్క అభివృద్ధి దేశ యువత యొక్క శక్తిని మన దేశ సామర్థ్యాన్ని ప్రపంచ దేశాలకు సరసన నిలిపి చాటిచెప్పారు. వికాసిత్ భారత్ స్ఫూర్తితో నేడు మన ప్రధాని పరిపాలన కొనసాగిస్తున్నారు.అంటే అది స్వామి వివేకానంద గారి ఆశయ సాధనలో ఒక భాగమే అన్నారు. తరాలు మారినా భవిష్యత్ తరాలు అందరూ కూడా స్వామి వివేకానంద ని స్మరిస్తూ వారు చూపిన మార్గాన్ని అనుసరిస్తూ స్ఫూర్తి పొందవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మైదుకూరు ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు యువమోర్చ పట్టణ అధ్యక్షులు మధు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబిరెడ్డి,వెంకటసుబ్బయ్య, గంగాధర్ యాదవ్,కృష్ణమోహన్ శివ సంజీవరాయుడు, అమరావతి, భాను, ఈశ్వరయ్య రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# జైభీమ్‌రావ్ భారత్ పార్టీ గడప గడపకు కార్యక్రమం..

**కరపత్రాలను విడుదల చేసిన జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, వాటి పరిష్కారమే ధ్యేయంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం మధ్యాహ్నం 3గంటలకు అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ గడప గడపకు జై భీమ్ రావ్ భారత్ కార్యక్రమ గోడ పత్రికలు (కరపత్రాలను) విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను నేరుగా అడిగి తెలుసుకుంటామన్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను క్రోడీకరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవి పరిష్కారమయ్యే వరకు పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా కో కన్వీనర్ కురబ నారాయణ, మహిళా అధ్యక్షురాలు మైమున, ఉరవకొండ మండల అధ్యక్షులు అనీఫ్, ధర్మవరం మండల అమ్రేష్ అధ్యక్షులు మండల ఉపాధ్యక్షులు అశోక్ మండల గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.






## మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం చట్ట రూపంగా

# విబిజి రాంజీ పథకం

**బిజెపి నాయకులు**

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని హిందూపురం ప్రెస్ క్లబ్ లో సోమవారం శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వి బి జి రామ్ జి పథకం పై విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ గుడిసె దేవానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని వి బి జి రామ్ జి పథకంగా చట్ట రూపం చేయడం లో ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ,కాంగ్రెస్ పార్టీ దురాగతాలను చేసిందని పేర్కొన్నారు. ఈ పథకంలో కొత్తగా ప్రవేశపెట్టిన 125 రోజులు పని దినాల పెంపు లాంటి విషయాలు విలేకరుల సమావేశంలో వివరించారు. అదేవిధంగా గుడిసె దేవానంద్ ను స్థానిక బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ ఏవి రమణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి బడబాగ్ని అమర్ దేవేంద్ర తదితరులు పాల్గొని వి బి జి రాంజి పథకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆదర్శ్ కుమార్, పట్టణ అధ్యక్షురాలు, 11 వ వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలేష్, సోషల్ మీడియా కన్వీనర్ అశోక్, యువ మోర్చా నాయకులు రవితేజ రెడ్డి, జయకృష్ణ, మారుతి, రాము, పురిడి మురళి, భారతి, శిరీష, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసులు మెమోరియల్ అండర్ 12 బాలుర క్రికెట్ టోర్నీ





## - ప్రారంభించిన ప్రముఖ చేనేత టిడిపి నాయకులు రాఘవ

**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం ఆర్డిటి మైదానం నందు అండర్ -12 బాలుర మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా మొదటి మ్యాచ్ లో ఆర్డిటి ధర్మవరం మరియు బత్తలపల్లి జట్ల మ్యాచ్ ను ప్రముఖ చేనేత టిడిపి నాయకులు సంధా రాఘవ ప్రారంభించగా ఈ కార్యక్రమంలో కొత్తపేట ఆది జింక పురుషోత్తం, జింకల రాజన్న,మరియు రాఘవ మిత్రబృందం, ఆర్డిటి రీజినల్ డైరెక్టర్ హనుమంతప్ప , బత్తలపల్లి ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాసులు , ఆర్ డి టి ధర్మవరం ఏరియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాసులు మరియు పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు. **మ్యాచ్ వివరాలు :** టాస్ గెలిచిన బత్తలపల్లి జట్టు ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ధర్మవరం జట్టు 20 ఓవర్లలో 242/1 పరుగులు చేసింది. గోవర్ధన్ 50 బంతుల్లో 16 ఫోర్లు, ఒక సిక్సర్ తో 101 పరుగులు చేశాడు. బద్రీనాథ్ 27 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 64 పరుగులు చేశాడు వేద వ్యాస్ 38 బంతుల్లో 6 ఫోర్లతో 61 పరుగులు చేశాడు. బత్తలపల్లి 20 ఓవర్లలో 81/5 పరుగులు చేసింది. బ్యాటర్ తౌఫిక్ 51 బంతుల్లో 8 ఫోర్లతో 42 పరుగులు చేశాడు. ధర్మవరం మ్యాచ్‌లో 161 పరుగుల తేడాతో విజయం సాధించింది అని కోచ్ రాజశేఖర్ తెలియజేసారు.

## వడ్డే ఓబన్న జయంతిని

# దిగ్విజయం చేసినందుకు కృతజ్ఞతలు



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతిని దిగ్విజయం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలని వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్డే కొంచెం వెంకటేశులు తెలిపారు. సోమవారం నగరంలోని ఎన్జీవో హోమ్ లో వడ్డెర సంఘం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ మురళి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశు లు, వడ్డెర నాయకులు చల్లా రామాంజనేయులు, మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అనంతపురంలో వడ్డే ఓబన్న జయంతి రాష్ట్ర కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో అట్టహాసంగా జరిపినందుకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు వడ్డెర సంఘం కుల బాంధవులకు పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఐదు రోజులుగా కష్టపడి విజయవంతం చేసిన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశు లకు,రాష్ట్ర నాయకులు మల్లెల జయరాం, వడ్డే గోపాలకృష్ణ, దళవాయి వెంకటనారాయణ, వడ్డే సిమెంట్ పోలన్న, అంజన్నప్ప, హనుమన్న అందరూ కలిసి ఐక్యమత్యంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, శ్రీనివాసులు, పిట్ల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి...!

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ తెలిపారు. తాడిపత్రి పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం నందు సోమవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంవిఐ-2రాజగోపాల్ మాట్లాడుతూ వాహనదారులు సీటుబెల్టు, హెల్మెట్లు తప్పనిసరిగా ధరించాలని, ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమన్నారు.మద్యం తాగి, నియమాలు ఉల్లంఘించి వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దన్నారు. ఆటో డ్రైవర్లు సామర్థ్యాన్ని మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. అనంతరం రోడ్డు భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పలు వాహనాల డ్రైవర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పండిత పరిషత్ కాలమానిని ఆవిష్కరణ

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ అనంతపురం జిల్లా అధ్యక్షులు వి హనుమేష్ అధ్యక్షతన స్థానిక భావసార క్షత్రియ వృద్ధాశ్రమములో సాహితీవేత్త శ్రీ బండి నారాయణస్వామి, పండిత పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎర్రి స్వామి 2026 కాలమానిని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా రచయిత బండి నారాయణస్వామి మాట్లాడుతూ.. తెలుగు భాషను సంరక్షించుకోవడం తెలుగు ఉపాధ్యాయుల బాధ్యతన్ని తెలిపారు రాష్ట్ర కార్యనిర్వాహ అధ్యక్షులు ఎర్రి స్వామి మాట్లాడుతూ.. తెలుగు భాష కనుమరుగు కాకుండా చూడాల్సిన బాధ్యత భాషా పండితుల మీద ఉందని ప్రాథమికోన్నత పాఠశాలలో భాషా పండితులను నియమించి తెలుగు భాషను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమానికి హనుమేష్ జిల్లా అధ్యక్షులు తులసి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఆర్థిక కార్యదర్శి పరిషత్ సభ్యులు సంజీవ్ కుమార్ గోపాల్ మస్తాన్ కొండయ్య రమణారెడ్డి శివమూర్తి గురు ప్రసాద్ తిరుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో

# సంక్రాంతి సంబరాల జోష్..






### పల్లె వాతావరణం ఉట్టి పడేలా ఏర్పాట్లు

### సాంప్రదాయ పద్ధతులతో పండుగ నిర్వహణ...

### సంప్రదాయ దుస్తులుతో ఉత్సాహంగా విద్యార్థులు

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** సంక్రాంతి ముందే సందడి వాతావరణం.. భోగి, సంక్రాంతి, కనుమ వంటి మూడు రోజుల పండుగతో అటు పల్లెలు, ఇటు పట్టణాలు ముస్తాబవుతుంటాయి.. ఇంటి ముందు గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, భోగిమంటలు, నానమ్మ చేసిన పిండివంటలు ఇలా సంక్రాంతి పండుగ గురించి ఎంత చెప్పిన తక్కువే.. ఇలాంటి పండుగను ముందస్తుగా లోలూరు వద్ద హర్ష టయోటా నందు ఉన్న హైదరాబాద్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

అనంతరం పాఠశాల సీఈఓ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ....సంక్రాంతి విద్యార్థుల జీవితాల్లో సరికొత్త వెలుగులు విరజిమ్మాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు గాలిపటంలోని దారం వంటి వారని, తల్లిదండ్రులు లేని జీవితం తెగిన గాలిపటం వంటిదని వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకొని, మంచి విజయాలను సొంతం చేసుకొని తల్లిదండ్రులకు బహుమతిగా ఇవ్వాలని ఈ సందర్భంగా విద్యార్థులకు హితవు పలికారు. పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి సంక్రాంతి పండుగలో ఎద్దులు ఏవిధంగా పరిగెడతాయో అదేవిధంగా చదువు విషయంలో విద్యార్థులు పరుగులు తీయాలని గాలిపటాలు ఎంత ఎత్తుకు ఎదుగుతుందో అంత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాలలో జరిగే ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల సీఈఓ ప్రతాపరెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిఎం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ..భారతీయ ప్రాచీన సంప్రదాయాలను గౌరవించాలని, దేశ సంస్కృతికి అను గుణంగా నడుచుకోవాలనే పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. పండుగల విశిష్ట తను ప్రతి ఒక్క విద్యార్థి చిన్నతనం నుంచి తెలుసుకోవాలని కోరారు సంక్రాంతి పండుగ విద్యార్థులు జీవితాల్లో వెలుగులు నింపాలని, విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ముందస్తుగా సంక్రాంతి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏజీఎం శంకర్ నారాయణ మాట్లాడుతూ... సంక్రాంతి పండగ మన సాంప్రదా యానికి ప్రత్యేకంగా నిలిచిందని అలాంటి సంక్రాంతిని ముందస్తుగా మన పాఠశాలలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తు చేస్తూ పూర్వీకుల ఏర్పాటు చేసిన పండుగల ఆచారాలను మరువకుండా ప్రతి ఒక్కరు వాటిని గుర్తించుకోవాలన్నారు.రైతు మన దేశానికి వెన్నెముక లాంటి వాడని. ప్రతి ఒక్కరూ రైతులను గౌరవించాల్సిన బాధ్యత ఉందని వివరించారు. అలాగే పశువులను దేవునిగా భావించి పూజించే సంప్రదాయం వెనుక ఉన్న ఆధ్యాత్మికత, ప్రకృతి పట్ల మనకున్న గౌరవాన్ని పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పిల్లల ముఖాల్లో మెరిసిన చిరునవ్వులు, పండుగ ఉత్సాహంతో నిండిన వాతావరణం ఈ కార్యక్ర మానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సంప్రదాయాలు, సంస్కృతి, విలువలను విద్యార్థుల్లో నాటే దిశగా ఈ ముందస్తు సంక్రాంతి వేడుకలు ఆదర్శప్రాయంగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపల్ ఉమా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల,తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# మైనేని వెంకట రత్నం ఆశయాలను కొనసాగిస్తాం..



### యూ.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.కోటేశ్వరప్ప

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉద్యమ పితామహుడు,ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకుడు, సంఘ నిర్మాతల్లో ఒకరైన కామ్రేడ్ మైనేని వెంకట రత్నం వర్ధంతి ని జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప అధ్యక్షతన సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబెర్ రమణయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

**కోటేశ్వరప్ప మాట్లాడుతూ..** ఈయన ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార వాణి ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రారంభం నుండి 1990 వరకు 15 సంవత్సరాలు పాటు ప్రధాన సంపాదకులుగా పత్రిక నిర్వహించారు. పోరాటాలకు పదునుపెడుతూ, విద్యా రంగంలో వస్తున్న మార్పులకు ప్రత్యామ్నాయం చూపుతూ విద్యా విషయక పత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దారని, ఐక్య ఉపాధ్యాయ పత్రికలో ఉద్యమ వార్తలే కాక ప్రశ్నోత్తరాలు, గుసగుసలు శీర్షికలతో పాటే విద్యా రంగం ఎదుర్కొంటున్న సమస్యలు నిరంతరం అధ్యయనం చేస్తూ, ఉపాధ్యాయుల్లో ఉద్యమ చైతన్యం, సృజనాత్మకత, సామాజిక స్పృహ పెంపొందించేలా ఆయన రచనలు వుండేవన్నారు. గుసగుసలు శీర్షిక అవినీతి అధికారుల గుండెల్లో రైళ్ళు పరుగేత్తిన్చేది. రాష్ట్రఆడిట్ కమిటీ మెంబెర్ రమణయ్య మాట్లాడుతూ..

అయన 1990 జనవరి 12న నెల్లూరు లో జరిగిన జన విజ్ఞాన వేదిక చెకుముకి ప్రారంభ సన్నాహక సమావేశంలో పాల్గొని, పత్రిక ఎలా నిర్వహించాలా అని పలు సూచనలు చేసి, నెల్లూరు నుండి విజయవాడ వెళ్తూ, మార్గ మధ్యంలో రైల్లో గుండెపోటు వచ్చి, ఒంగోలులో చికిత్స పొందుతూ మరణించారన్నారు.

**రాష్ట్ర కౌన్సిలర్ గోవిందరాజులు మాట్లాడుతూ..** ఆనాటి నాయకత్వం చేసిన కృషి వలన మన సంఘానికి సైనికులు లాంటి కార్యకర్తలు తయారయ్యారు. అటువంటి కృషి కొనసాగాలి.

**పూర్వ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ..** మారిన నేటి పరిస్థితుల్లో ఉపాధ్యాయుల్లో, కార్యకర్తల్లో ఉద్యమ చైతన్యం కలిగించి, విద్య కార్పోరేటీకరణను వ్యతిరేకించాలి. అందుకు తగిన స్పూర్తిని మన ఐక్య ఉపాధ్యాయ పత్రిక ద్వారా అందించాలి.

ప్రతి ఉపాధ్యాయునికి, ప్రతి పాఠశాలకు మన పత్రిక అందేలా కృషి చేయాలి. మైనేని లక్ష్యం అదే, అదే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులర్పించారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వి. కోటేశ్వరప్ప, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ రమణయ్య, రాష్ట్ర కౌన్సిలర్ వి గోవిందరాజులు, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర,జిల్లా కార్యదర్శి అర్జున్, నాయకులు మహమ్మద్ గౌస్, శేషప్ప, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రజక మహిళలకు ఉచితంగా ఇస్త్రీ పెట్టెలు



**- పంపిణీ చేసిన విఆర్. రామిరెడ్డి, వి ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి...**

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలో వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్. రామిరెడ్డి, వి ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి లు రజకుల మహిళలకు 40 వేల రూపాయలు విలువచేసే 20 ఇస్త్రీ పెట్టెలు ఉచితంగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విఆర్ రామిరెడ్డి మాట్లాడుతూ రజకుల వృత్తి రోజురోజుకు దయనీయ పరిస్థితిగా ఉంది. రజకులను మన రాష్ట్రంలో ఎస్సీ జాబితాలో చేరుస్తామని గత ఎన్నికల సమయంలో చెప్పడం జరిగింది. రాష్ట్ర జనాభాలో 6.8% శాతం రజకులు ఉన్నారు. మనదేశంలో 17 రాష్ట్రాలు రజకులు ఎస్సీ జాబితాలో ఉన్నారు. కావున ప్రభుత్వం రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రజక సూరి, రజక పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.